



పోలీస్ బ్యారెక్స్ మైదానంలో జాతీయ పతాకానికి మంత్రి సత్యప్రసాద్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వందన సమర్పణ

రాష్ట్రాభివృద్ధికి పునరంకితం



ప్రసంగిస్తున్న మంత్రి సత్యప్రసాద్



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

జిల్లా సమగ్ర, సర్వతోముఖాభివృద్ధికి, పేదరికం నిర్మూలనకు అందరూ సహకరించాలి

78వ స్వాతంత్ర్య దినోత్సవంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపు

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):

జిల్లా సమగ్ర, సర్వతోముఖాభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు, ప్రజా సంక్షేమానికి అందరూ సహకరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం పోలీస్ పరేడ్ మైదానంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ స్వాతంత్ర్య ఫలాలు అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. సమాజంలో అందరూ సమానంగా ఎదిగినప్పుడు... ప్రధానంగా విద్య, వైద్య సేవలు అంది పేదరికం నుంచి విముక్తి పొందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టన్నారు. అయితే ఈ మధ్య కాలంలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు ప్రజలు ముఖ్యంగా యువత బానిసలు కావడం ఆందోళన కలిగించే అంశమన్నారు. యువతీ, యువకులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గంజాయి, మత్తుపదార్థాల నిర్మూలనను క్షేత్రస్థాయిలో చేపట్టే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని మాదక ద్రవ్య రహిత జిల్లాగా చేయాలని కోరారు. భావితరాలకు స్వేచ్ఛాయుత ప్రశాంత జీవనం అందించడమే లక్ష్యంగా ముందుకుసాగి, అహర్నిశలూ శ్రమించి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం అర్పించిన త్యాగ ధనులకు నిండు మనసుతో నివాళులర్పిస్తున్నానన్నారు.

- మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి
- స్వాతంత్ర్య సమరయోధులు కన్న కలలను సాకారం చేసేందుకు మన వంతు బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిద్దాం
- స్వాతంత్ర్య పోరాటంలో విశాఖ జిల్లా పాత్ర స్ఫూర్తిదాయకం

ఆంధ్రప్రదేశ్‌లో టంగుటూరి ప్రకాశం పంతులు, భోగరాజు పట్టాభిసీతారామయ్య, దుర్గాబాయి దేశ్‌ముఖ్, పింగళి వెంకయ్య, గరిమెళ్ల సత్యనారాయణ, గౌతులచ్చన్న వంటి యోధులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. విశాఖ జిల్లాలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, తెన్నేటి విశ్వనాథం, కందాళ సుబ్రహ్మణ్య తిలక్, దిగుమర్తి రామస్వామి దంపతులు, కేఎస్ గుప్త, గాం గంటం దొర, మల్లుదొర వంటి త్యాగధనులు స్వరాజ్య పోరాటంలో పాల్గొన్నారన్నారు. ముఖ్యంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు మన్యం ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించి ఆంగ్లేయులను ముచ్చెమటలు పట్టించారన్నారు. ఆయన పోరాటం జాతీయోద్యమంలో మన రాష్ట్రాన్ని ప్రముఖ స్థానంలో నిలబెట్టిందన్నారు. మనం ఈ రోజు స్వేచ్ఛగా ఉన్నామంటే అది స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ప్రతిఫలమేనని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వృథాకానివ్వకుండా దేశ ఉన్నతికి, రాష్ట్ర అభ్యున్నతికి మన వంతు కృషిచేయాలని కోరారు. మహా యజ్ఞంలా సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో సమిధలైన త్యాగమూర్తుల కలలు సాకారం చేయడానికి మన వంతు బాధ్యతను అంకిత భావంతో నిర్వరిస్తూ రాష్ట్రాభివృద్ధికి తద్వారా దేశాభివృద్ధికి పునరంకితం అవుదామన్నారు. విశాఖ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు జిల్లా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న పార్లమెంటు, శాసన మండలి, శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాజకీయపార్టీల ప్రజాప్రతినిధులు, కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, సీపీ, అన్ని శాఖల అధికారులు, న్యాయాధిపతులు, మీడియా, స్వచ్ఛంద సంస్థలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, నగర జాయింట్ సీపీ ఫకీరప్ప, డీసీపీ తరుణ్ వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ కమిషనర్లు కేఎస్ విశ్వనాథన్, సంపత్‌కుమార్, డీఆర్వో కె.మోహన్‌కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ ఇతర అధికారులు పాల్గొన్నారు. విశాఖ పార్లమెంటు సభ్యుడు ఎం.శ్రీభరత్, శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవి రావు, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ విశాఖ గండి బాబ్జీ, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూటికుప్పల సూర్యారావు, తదితరులు హాజరయ్యారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్, జాయింట్ సీపీతో కలిసి ప్రత్యేక వాహనంపై పోలీసుల దళాలు, ఎన్‌సీసీ, స్కౌట్ బృందం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ శాఖల అభివృద్ధిని తెలిపే శకటాల ప్రదర్శన రద్దు ... మిగతా 6వ పేజీలో



జాతీయ పతాకం రంగులతో విద్యార్థులు



భీమిలిలోని టీడీపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాలతో అలంకరించిన బైక్‌పై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

కొత్తగా రేషన్ డిపోలు

- జిల్లాలో 1,000 కార్డులకు మించి ఉన్న డిపోల విభజన
- డ్వాక్రా సంఘాలు, సొసైటీలు నిర్వహించే డిపోలపై విచారణ
- బినామీల ఏరివేతకు నిర్ణయం

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):

రేషన్ డిపోల పనితీరును చక్కదిద్దాలని కూటమి ప్రభుత్వం యోచిస్తోంది. కార్డుదారులకు సరకులు పంపిణీలో ఇబ్బంది లేకుండా కొత్తగా మరిన్ని డిపోలు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ విషయాలను పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనప్రాయంగా వెల్లడించడంతోపాటు అధికారులకు తగిన ఆదేశాలు జారీచేశారు.

విశాఖ జిల్లాలో ప్రస్తుతం 641 డిపోలు ఉండగా ప్రభుత్వ నిర్ణయం మేరకు కొత్తగా మరికొన్ని డిపోలు రానున్నాయి. జిల్లాలో మధురవాడ, ఆరిలోవ, వన్‌టౌన్, గాజువాక ప్రాంతాల్లోని పలు డిపోల పరిధిలో కార్డుల సంఖ్య 1,000, అంతకు మించి ఉంది. కొన్ని డిపోల పరిధిలో 400 నుంచి 600 బియ్యం కార్డులు ఉన్నాయి. తక్కువ కార్డులున్న డిపోల నిర్వహణ భారంగా ఉంది. అదే సమయంలో 1,000 కంటే ఎక్కువ కార్డులున్న డిపోల పరిధిలో సరకుల పంపిణీ ఆలస్యమవుతోంది. దీనికితోడు పోర్టబిలిటీ అమలులోకి రావడంతో ఇతర ప్రాంతాల నుంచి తాత్కాలికంగా వలస వచ్చిన వారికి సరకులు ఇస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం 5.29 లక్షల బియ్యం కార్డులు ఉండగా, రేషన్ డిపోలు 641 ఉన్నాయి. అయితే 1,000 కార్డులు దాటిన డిపోలను విభజించి కొత్తగా డిపోలు ఏర్పాటుచేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. కానీ, కొందరు డీలర్లు రాజకీయ నాయకుల సహకారంతో విభజనను అడ్డుకుంటున్నారు. ఇదిలావుండగా గత ప్రభుత్వంలో ... మిగతా 6వ పేజీలో

దయనీయ స్థితిలో ఉక్కు

ముడి పదార్థాల కొరతతో పడిపోయిన ఉత్పత్తి

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం స్టీల్ ప్లాంటు సమస్యల్లో కూరుకుపోతున్నా పట్టించుకునే నాథుడు కనిపించడం లేదు. ప్లాంటును ప్రైవేటీకరించడం లేదని ఒక్కమాట చెప్పి కేంద్ర పెద్దలు చేతులు దులిపేసుకున్నారు. కానీ ఇక్కడ పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేయడానికి అవసరమైన ముడిపదార్థాలు లేవు. చేతిలో చిల్లిగవ్వ లేదు. జూలై నెల జీతాలు ఆగస్టు 15వ తేదీ వచ్చినా ఇప్పటివరకూ ఇవ్వలేదు. ఇంత దీన స్థితిలో ఉంటే అవసరమైనవి సమకూర్చాల్సిన ఉక్కు మంత్రిత్వ శాఖ... ఆ పని చేయకుండా సిబ్బందిని తగ్గించాలని, సదుపాయాలు తగ్గించుకోవాలని, పొదుపు చేయాలని ఉచిత సలహాలు ఇస్తోంది.

- 15వ తేదీ వచ్చినా ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి
- సమస్యలో మునిగిపోతున్నా పట్టని పాలకులు
- ఆపరేషన్ డైరెక్టర్ లేకుండానే నిర్వహణ
- ఒకే అధికారికి అనేక బాధ్యతలు
- మరో మూడు నెలల్లో ముగియనున్న సీఎండీ పదవీకాలం
- ఇంకా ఖరారు కాని ఇంటర్వ్యూలు



స్టీల్‌ప్లాంటు ఎందుకూ పనికి రాదని ముద్ర వేసి అతి తక్కువ ధరకు విక్రయించడానికి తెర వెనుక కుట్ర జరుగుతోందన్నది కార్మిక వర్గాల ఆరోపణ. అందుకు తగ్గట్టుగానే నిర్ణయాలు ఉంటున్నాయి. ప్లాంటులో మొత్తం మూడు బ్లాస్ట్ ఫర్నేసు(బీఎఫ్)లు ఉండగా...ముడి పదార్థాలు లేవని 2022 జనవరిలో బీఎఫ్-3ని అప్పటి ఆపరేషన్స్ డైరెక్టర్ సక్సేనా మూసేశారు. ఆ నిర్ణయాన్ని అప్పట్లో పెద్దలంతా ప్రశంసించారు. ఆ తరువాత ఆయన మ్యాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ కంపెనీకి సీఎండీగా వెళ్లిపోయారు. ఆ తరువాత ఆపరేషన్స్ డైరెక్టర్ పోస్టును ఇప్పటివరకు భర్తీ చేయలేదు. ప్లాంటును ఎలా ఆపరేట్ చేయాలనేది డైరెక్టరే నిర్ణయిస్తారు. అటువంటి పోస్టును ఖాళీగా ఉంచారు. సీఎండీగా అతుల్ భట్‌ను 2021 ఆఖరి త్రైమాసికంలో నియమించారు. ఆయన తనకు అనుకూలంగా ఉంటారని ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా ఏకే బాగ్చీని రప్పించుకున్నారు. వాస్తవానికి విశాఖపట్నం ప్లాంటులో ఎటువంటి ప్రాజెక్ట్స్ లేవు. ఆ పోస్టు అవసరం కూడా లేదు. కానీ బాగ్చీ కోసం దానిని భర్తీచేశారు. ఆ తరువాత ఖాళీగా ఉన్న ఆపరేషన్స్ డైరెక్టర్ పోస్టును అదనపు బాధ్యతలుగా అప్పగించారు. ఇదిలావుండగా కమర్షియల్ డైరెక్టర్ నిర్వహణలో మార్కెటింగ్, మెటీరియల్ కొనుగోళ్లు ఉంటాయి. తాను చెప్పినచోట మెటీరియల్స్ కొనడం లేదని ఆగ్రహించిన సీఎండీ ఆ బాధ్యతలు కమర్షియల్ డైరెక్టర్ నుంచి తప్పించి ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌కు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఐరన్‌ఓర్, కోకింగ్ కోల్ కొనుగోళ్లలో అవకతవకలు జరుగుతున్నాయని కార్మిక సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు.

ముగిసిపోతున్న సీఎండీ పదవీకాలం

ప్రస్తుత సీఎండీ అతుల్ భట్ పదవీ కాలం ఇంకో రెండు నెలల్లో ముగిసిపోనుంది. ఇలాంటి సందర్భాల్లో మూడు నెలలు ముందుగానే నోటిఫికేషన్ జారీ చేసి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. కొత్త సీఎండీ పోస్టుకు ప్రకటన జారీచేసినా ఇంకా ఇంటర్వ్యూలు నిర్వహించలేదు. మరికొంతకాలం ఇక్కడే సీఎండీగా కొనసాగడానికి అతుల్‌భట్ ప్రయత్నాలు చేస్తున్నట్టు చెబుతున్నారు. ప్లాంటుకు తీరని నష్టం కలిగించి, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి తీసుకువచ్చిన ప్రస్తుత సీఎండీకి ఎటువంటి పరిస్థితుల్లోను పొడిగింపు ఇవ్వకూడదని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

బదిలీల సందడి

నేటితో ముగియనున్న ఎన్నికల కోడ్

- పోలీస్ శాఖలో బదిలీల హడావిడి
- పోస్టింగ్‌ల కోసం సీఐల ప్రయత్నాలు
- ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు



విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలో ఎన్నికల కోడ్ శుక్రవారంతో ముగియనున్న నేపథ్యంలో పోలీస్ శాఖలో బదిలీల హడావిడి మొదలైంది. పోస్టింగ్‌ల కోసం ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

సాధారణ ఎన్నికల తర్వాత నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో సీఐల బదిలీలు జరగలేదు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు తమకు అనుకూలురైన వారిని నియోజక వర్గాల్లో నియమించుకోవాలని భావించారు. అదే సమయంలో సీపీగా శంఖబ్రతబాగ్చి బాధ్యతలు చేపట్టారు. ఆయన సమర్థులైన సీఐలను నగరానికి తీసుకువచ్చేందుకు కసరత్తు చేశారు. నగరం నుంచి కొంతమందిని బయటకు పంపించేయడం ఖాయమని తేలడంతో వారి స్థానంలోకి వచ్చేందుకు ఎన్నికల ముందు బయటకు వెళ్లిపోయిన సీఐలు ప్రయత్నాలు సాగించారు. ఇంతలో (గత నెల 30) స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీకావడంతో కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో బదిలీలకు వీలుపడలేదు. కోడ్ సెప్టెంబరు ఆరో తేదీ వరకూ అమలులో ఉంటుందనుకున్నారు. అప్పటివరకూ బదిలీలు చేయకూడదని సీపీ నిర్ణయించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవం కావడంతో శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు కోడ్ ముగియబోతోంది. దాంతో సీఐల బదిలీల అంశం తెరపైకి వచ్చింది. ఇప్పటికే సీపీ ఒక జాబితా సిద్ధం చేసుకున్నట్టు పోలీస్ అధికారులు చెబుతున్నారు. గత 20 రోజుల వ్యవధిలో కొన్ని మార్పులు చేయాల్సిన పరిస్థితి ఎదురైనట్టు పేర్కొంటున్నారు. ప్రస్తుతం విజయవాడలో ఉన్న సీపీ శుక్రవారం సాయంత్రానికి నగరానికి ... మిగతా 6వ పేజీలో

అమాంతం పెరిగిన పూల రేట్లు

- కిలో చామంతులు రూ.600
- పండ్ల ధరలకూ రెక్కలు
- శ్రావణ శుక్రవారం నేపథ్యంలో వ్యాపారుల ఇష్టారాజ్యం

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):

నగరంలో వర్తకులు కొందరు... భక్తులను దోచుకుంటున్నారు. శ్రావణ మాసంలో రెండో శుక్రవారం అత్యధికులు వరలక్ష్మి వ్రతం చేసుకుంటారు. ఈ పూజకు అమ్మవారిని పూలతో అలంకరించి అన్ని రకాల పండ్లను నైవేద్యంగా పెడతారు. స్థోమతకు తగ్గట్టు కొత్త బంగారు నగలు కొని అలంకరిస్తారు. ఈ నేపథ్యంలో గురువారం వ్యాపారులు పూజా సామగ్రి ధరలు అమాంతం పెంచేశారు. రైతుబజార్లలో చామంతులు కిలో రూ.400 ధర పెట్టినా ఎవరూ ఆ రేటుకు ఇవ్వలేదు. గిట్టుబాటు కాదంటూ రూ.600 చొప్పున విక్రయించారు. అలాగే యాపిల్స్ వంద రూపాయలకు మూడు, దానిమ్మ వందకు రెండు, సీతాఫలాలు వందకు నాలుగు ... మిగతా 6వ పేజీలో

మార్కెట్ కిటకిట



పూజ సామగ్రి కొనుగోలు కోసం వచ్చిన వారితో గురువారం కిటకిటలాడుతున్న పూర్ణా మార్కెట్

ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ అందుకున్న సీపీ



సీఎం చంద్రబాబునాయుడు నుంచి ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ అందుకుంటున్న సీపీ శంఖబ్రతబాగ్చి



ఇండియన్ పోలీస్ మెడల్ అందుకుంటున్న క్రైమ్ ఎస్ఐ సూరిబాబు

నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి ప్రతిష్టాత్మకమైన ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌ను అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో గురువారం జరిగిన వేడుకల్లో ఆయనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మెడల్ అందజేశారు. అదే కార్యక్రమంలో క్రైమ్ విభాగంలో ఎస్ఐగా పనిచేస్తున్న డి.సూరిబాబు ఇండియన్ పోలీస్ మెడల్‌ను సీఎం చేతుల మీదుగా అందుకున్నారు. - విశాఖపట్నం/ఆంధ్రజ్యోతి


సీతంపేట: స్వాంతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్


బీజేపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



ప్రతిజ్ఞ చేయిస్తున్న కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

అక్కయ్యపాలెం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రేటర్ 26వ వార్డులో కార్పొరేటర్ ముక్కా శ్రావణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముక్కా ముత్యాలనాయుడు, కిశోర్‌కుమార్, లక్ష్మణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎం ఆర్.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. పీడీ ఎ.సునంద్ ఆధ్వర్యంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ వంగల అప్పలరాజు, వైస్ చైర్‌పర్సన్ బోనెల ఉషారాణి, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఎన్‌సీసీ క్యాడెట్ల మార్చ్‌ఫాస్ట్ ఆకర్షణగా నిలిచింది. ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పి.అప్పలనాయుడు, నాగమణి, సబీనా, కృష్ణవేణి, ఉపాధ్యాయులు మాణిక్యం, జ్యోతి, రామలక్ష్మి, ఎ.సునంద్, పద్మలత, నిర్మల, కిశోర్, ధర్మారావు పాల్గొన్నారు. జగ్గారావు బ్రిడ్జి వివేకానంద ఆస్పత్రిలో జాతీయ పతాకాన్ని జనసేన ఉత్తర ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్ ఆవిష్కరించారు. బోడసింగ్ శ్రీధర్, కనకరాజు, బాలాజీ, అన్వర్, సంపత్, నవీన్, మనోజ్ పాల్గొన్నారు. రైల్వేన్యూకాలనీలో దక్షిణ టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ జెండా ఎగుర వేశారు. అకిరెడ్డి జగదీష్, వెంకటరమణారావు, రామకృష్ణ, శ్రీకృష్ణ, జుబేరు, కాశీప్రసాద్, రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్పొరేటర్ గొలగాని వీరారావు పలు ప్రాంతాల్లో జెండాను ఆవిష్కరించి, పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీశివప్రసాద్, రమణారావు, గురునాథ్ పాల్గొన్నారు. నరసింహనగర్ రైతుబజారులో ఎస్టేట్ అధికారి పి.చిన్నబాబు జాతీయ పతాకాన్నిఆవిష్కరించారు. సన్యాసిరావు, ఆదినారాయణ, దేవి తదితరులు పాల్గొన్నారు. పోర్టు ట్రస్ట్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో అధ్యక్షుడు గొర్లె చందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గురుప్రసాద్, వెంకటరావు, ఫ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శంకువానిపాలెంలోని వాగ్దేవి పాఠశాలలో బీవీపీ ప్రాంత అధ్యక్షుడు వంకాయ సన్యాసిరాజు జెండా ఎగురవేశారు.

మర్రిపాలెం పరిధిలో...

మర్రిపాలెం: గ్రేటర్ 53వ వార్డు జనసేన అధ్యక్షుడు నీరుకొండ దివాకర్ ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ పార్టీ కన్వీనర్ పసుపులేటి ఉషాకిరణ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈస్టర్న్ నేవల్ కమాండ్ కేటీటీ ఉద్యోగుల అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు పతాకాన్ని ఆవిష్కరించారు. సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య అధ్యక్షుడు సనపల నారాయణస్వామి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం జరిగింది. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.

ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో...

ద్వారకాబస్‌స్టేషన్: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఫలించాలని, అన్ని రంగాల్లోను ప్రగతి సాధించాలని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ అంధవరపు అప్పలరాజు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం కార్యాలయం ఆవరణలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉద్యోగులంతా చిత్తశుద్ధి, క్రమశిక్షణతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. డిప్యూటీ చీఫ్‌ట్రాఫిక్ మేనేజర్ జి.సత్యనారాయణ, పర్సనల్ ఆఫీసర్ జె.తిరుపతి, అమరసింహుడు, వంశీమోహిని, ఉదయశ్రీ, మోహనరావు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కింగ్ జార్జి ఆస్పత్రిలో...

మహారాణిపేట: ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కేజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మెరుగైన సేవలందించిన సిబ్బందికి పతకాలు అందజేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ ఐ.వాణి, డాక్టర్ రాధాకృష్ణ, ఆర్ఎంవోలు ధవళ బాస్కరరావు, వైద్యులు పాల్గొన్నారు.

కంచరపాలెంలో...

కంచరపాలెం: కప్పరాడలో ఎంపీ శ్రీభరత్ జెండా ఎగురవేశారు. గంగన్ననగర్‌లో తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, 48వ వార్డులో వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు బర్మాక్యాంపులో బీజేపీ నాయకురాలు పి.శ్యామలా దీపిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవోలు సోమేశ్వరరావు, దివాకర్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. హెచ్‌ఎంలు సీహెచ్.కిరణ్‌కుమార్, ఎస్.విజయలక్ష్మి, ఇర్ఫాన్, కళ్యాణి పాల్గొన్నారు.

కార్మిక శాఖ కార్యాలయంలో...


కార్యక్రమంలో డీసీఎల్ సునీత, అధికారులు

అక్కయ్యపాలెం: అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని కార్మిక శాఖ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్మికశాఖ ఉప కమిషనర్ ఎం.సునీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారన్నారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ పరిధిలో...

పూర్ణామార్కెట్: వన్‌టౌన్ పరిధిలో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. వెలంపేట పోస్టాఫీసు, గాజుల వీధి, పూర్ణామార్కెట్, స్క్రాప్ వ్యాపారులు జరిపిన వేడుకల్లో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు జాతీయజెండాను ఆవిష్కరించారు. టీడీపీ కార్యాలయంలో దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, పార్టీ నాయకులు బొచ్చా రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి కూడలి వద్ద టీడీపీ నేతలు మజ్జి త్రినాథ్, వెంకటేశ్వరరావు వాసు తదితరులు జెండా ఎగురవేశారు. కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఈవో శ్రీనివాసులరెడ్డి జెండాను ఎగురవేశారు.

జోన్-5 కార్యాలయంలో...

జ్ఞానాపురం: జ్ఞానాపురం జోనల్ కార్యాలయంలో జెడ్సీ ఆర్‌జీవీ కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సెయింట్ జోసఫ్ మహిళా కళాశాలలో వేడుకలు జరిగాయి. 32వ వార్డు జనసేన పార్టీ కార్యాలయం, రైల్వే స్కూల్, అల్లిపురం మార్కెట్‌లో కార్పొరేటర్ కందుల నాగరాజు, ఎంజీఎం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నాగభూషణం ఆధ్వర్యంలో కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి, 41వ వార్డులో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమా శ్రీధర్ జెండాను ఎగురవేశారు.

మురళీనగర్‌లో...

మాధవధార: స్థానిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాళ్ళపల్లి సత్యనాధం, గుండూరి కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. వైశాఖి పార్కులో అధ్యక్షుడు సనపల వరప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పృధ్వీరాజ్, జగన్నాథం, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, రాఘురామ్, పండా, చంద్రమౌళి పాల్గొన్నారు.

శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో...

సీతమ్మధార: సీతమ్మదార శ్రీప్రకాష్ విద్యానికేత్‌లో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ట్రైనింగ్ ప్లేస్‌మెంట్స్ చైర్మన్ డాక్టర్ ఆర్ వెంకటరావు, టీవీఆర్ చౌదరి జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. విద్యార్థులు పరేడ్ నిర్వహించి సాంస్కృతిక ప్రదర్శలు చేశారు. డైరెక్టర్ చిట్టూరి వాసు పాల్గొన్నారు. ద్వారకానగర్ రవీంద్రభారతి పాఠశాలలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీ నవ్యకిరణ్ చైతన్య జెండాను ఎగురవేశారు. వెంకటేష్, గాయత్రిదేవి, శ్యామల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్ కార్యాలయంలో...

సీతమ్మధార: తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ పృధ్వీతేజ్ ఇమ్మడి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. 93 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. డి.చంద్రం, ప్రసన్నకుమార్, డి.సుమన్ కళ్యాణి, వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్, ఎస్.మసిలామని, జె.శ్రీనివాసరావు, అచ్చి రవికుమార్, మూర్తి, బి.అశోక్‌కుమార్, రమణమూర్తి పాల్గొన్నారు.

వీఎంఆర్‌డీఏలో...


మాట్లాడుతున్న వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్

విశాఖపట్నం: స్వాతంత్ర్యం సాధించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని వీఎంఆర్డీఏ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గాంధీ, నెహ్రూ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఉద్యోగులంతా పారదర్శకంగా పనిచేయాలని కోరారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యదర్శి కీర్తి, ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో...

స్థానిక బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పసుపులేటి ఉషాకిరణ్, శ్యామలదీపిక, కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంలో...

సీతంపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్, శివప్రసాద్‌రెడ్డి, ఉషాకిరణ్, ప్రశాంతి, లక్ష్మీచౌదరి తదితరులు పాల్గొన్నారు. మధురానగర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో బీజేపీ నాయకులు శ్యామల దీపిక జాతీయ జెండాను ఎగురవేశారు.

డాబాగార్డెన్స్: యూనియన్ బ్యాంకు జోనల్ కార్యాలయం ఆవరణలో జోనల్ మేనేజర్ షాలినీ మీనన్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులంతా గొప్పస్థాయిలో ఉండాలని రమాదేవి భానోజీరావు ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం హనుమంతు ప్రభాకర్ అన్నారు. డాబాగార్డెన్స్ జీవీఎంసీ ఆర్‌బీఎంయుపీ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎంఎస్‌ఎం చైర్మన్ , వైస్ చైర్మన్‌లతో కలిసి ఆయన ఆవిష్కరించారు.


మురళీనగర్‌లో వాకర్స్ జెండా వందనం


జెండా ఆవిష్కరిస్తున్న ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ్, అక్కయ్యపాలెం హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు


శ్రీప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థుల ప్రదర్శన


డాబాగార్డెన్స్‌లో మాట్లాడుతున్న హెచ్‌ఎం ప్రభాకర్

స్వాతంత్ర్యోద్యమంలో ముస్లింల పాత్ర అమోఘం

» విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్


ముస్లింలు నిర్వహించిన సభలో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్, టీడీపీ నాయకులు

జగదాంబ కూడలి, ఆగస్టు 15: స్వాతంత్ర్యోద్యమంలో ముస్లింల పాత్ర మరువరానిదని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. పూర్ణామార్కెట్ వద్ద విశాఖ యంగ్‌మన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య సమరంలో ముస్లింల పాత్ర సభలో ఎంపీ మాట్లాడారు. అనేక పోరాటాల్లో ముస్లింలు పాల్గొన్నారన్నారు. నగరంలో ఇలాంటి సభ నిర్వహించడం అభినందనీయమన్నారు. దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో ముస్లింలు పాల్గొనడం గొప్పవిషయమన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు చిన్న రెహమాన్, షేక్ షరీఫ్, టీడీపీ నేతలు గండి బాబ్జీ, సీతంరాజు సుధాకర్, విల్లూరిభాస్కరరావు, మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ రెహమాన్, మహ్మద్ నజీర్, అబ్దుల్ ఆసీఫ్, నౌషద్, జహంగీర్, మున్సీర్ ఇస్మాయిల్, మహమ్మద్ గౌస్, ఆసమ్ ఆమురి, సీఐ ఇలియాస్ అహ్మద్ పాల్గొన్నారు.

18న నగరానికి నీతి ఆయోగ్ సభ్యుడి రాక

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టరు వీకే.సారస్వత్ రెండురోజుల పర్యటన నిమిత్తం ఈనెల 18న నగరానికి రానున్నారు. 19న గీతం విశ్వవిద్యాలయంలో ఐఎస్ఎఫ్‌సీ సదస్సుకు హాజరవుతాయని అధికార వర్గాలు తెలిపాయి.

స్టార్ మిస్ టీన్ ఇండియా విజేతకు అభినందన


కావ్య శీలంను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ మిథు శ్రీనివాసరావు

కంచరపాలెం, ఆగస్టు 15: స్టార్ మిస్ టీన్ ఇండియా 2024 పోటీల్లో విజేతగా స్థానిక న్యూటన్ పాఠశాల పూర్వవిద్యార్థిని కావ్య శీలం ఎంపికవడంతో ఆమెను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. న్యూటన్ పాఠశాలలో 2020-21 బ్యాచ్‌లో పదో తరగతి చదివిన కావ్య ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో నిర్వహించిన స్టార్ మిస్ టీన్ ఇండియా పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి వివిధ రౌండ్స్‌లో విజేతగా నిలిచింది. పోటీలలో వివిధ రాష్ట్రాల నుంచి 35 మంది పాల్గొనగా కావ్య స్టార్ మిస్ షైనింగ్ స్టార్ 2024 బిరుదును కూడా దక్కించుకుంది. గురువారం పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన కావ్యను స్కూల్ కరస్పాండెంట్ బి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ బి.మిధు, ఉపాధ్యాయులు అభినందించి జ్ఞాపికను అందజేశారు.

రాష్ట్రాభివృద్ధికి పునరంకితం

... 5వ పేజీ తరువాయి

చేశారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 100 అడుగుల జాతీయ పతాకంతో సిబ్బంది ప్రదర్శన చేశారు. అనంతరం పలు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శలు నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రముఖులు, అధికారుల వద్దకు మంత్రి స్వయంగా వెళ్లి ఆప్యాయంగా పలకరించారు.

బాగా పనిచేయండి...

ప్రతి ఒక్కరినీ పలకరించి ప్రశంసాపత్రం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ శాఖలకు చెందిన 416 మంది అధికారులు, సిబ్బందికి, విద్యార్థులకు మంత్రి ప్రశంసాపత్రాలు అందజేశారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీఆర్వో మోహన్‌కుమార్, విశాఖపట్నం ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, పలువురు జిల్లా అధికారులు ప్రశంసా పత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ మంత్రి భుజం తట్టి బాగా పనిచేయాలని ప్రోత్సహించారు. మహిళలను ఉద్దేశించి..ఏమ్మా బాగున్నారా.. విధి నిర్వహణలో బాగా పనిచేయాలని కోరడంతో వారంతా ఆనందం వ్యక్తంచేశారు. కాగా జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యులైన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు సంస్థల ప్రతినిధులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇంకా జీవ వైవిధ్యం, పర్యావరణం, తదితర అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు, షార్ట్‌ఫిల్మ్ రూపకర్తలకు మంత్రి ప్రశంసాపత్రాలు అందజేశారు.

కొత్తగా రేషన్ డిపోలు

... 5వ పేజీ తరువాయి

రకరకాల కారణాలతో పలు డిపోలను వైసీపీ నాయకులు/ప్రజాప్రతినిధుల సూచన మేరకు తాత్కాలికంగా డ్వాక్రా సంఘాలకు అప్పగించారు. వీటిలో కొన్నింటిని డ్వాక్రా సంఘాల తరపున బినామీలు నడుపుతున్నారు. గత ఏడాది డీలర్ పోస్టుల భర్తీకి జిల్లా అధికారులు నిర్ణయించగా 36 సంఘాల సభ్యులు కోర్టుకు వెళ్లడంతో నియామకం నిలిచిపోయింది. ఇప్పటికీ జిల్లాలో పలు డిపోలు బినామీల చేతుల్లో ఉన్నాయి. ఇదిలావుండగా కొన్ని డిపోలను చాలాకాలం క్రితం సహకార సంఘాలకు అప్పగించారు. ప్రస్తుతం సహకార సంఘాల పాలకవర్గాలు మారిపోవడంతో డిపోలను కొందరు బినామీలు నిర్వహిస్తున్నారు. బినామీల చేతుల్లో ఉన్న డిపోలకు సరకులు విడుదల సమయంలో ఒరిజినల్ డీలర్ల వేలిముద్రలు తీసుకునేలా అనేక మార్పులు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. కొత్త డిపోల ఏర్పాటుచేసే సమయంలో బినామీలు, డ్వాక్రా సంఘాలు, సహకార సంఘాల చేతుల్లో ఉన్న డిపోలపై సమగ్రంగా విచారణ చేయాలని, తద్వారా ఏర్పడే ఖాళీలను నిరుద్యోగులతో భర్తీ చేయాలని వినియోగదారుల ఫోరం ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

మార్కెట్ కిటకిట

... 5వ పేజీ తరువాయి

చొప్పున విక్రయించారు. అరటి పండ్ల వ్యాపారులైతే మరీ దారుణంగా రేటు పెంచేశారు. డజను చిన్న అరటిపండ్లు రూ.100కు అమ్మారు. రైతుబజార్లలో రూ.70 పెట్టినా ఎవరూ ఆ ధరకు విక్రయించలేదు. ధరలు ఎక్కువైనా మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.

కాసు బంగారం బాగా ఖరీదు

బంగారం ధర గురువారం 22 క్యారెట్లు రూ.6,555గా నిర్ణయించారు. ఒక గ్రాము బరువు కలిగిన కాసు తీసుకుంటే దానికి రూ.7,350 తీసుకున్నారు. దీనికి కూడా తరుగు అంటూ 9 శాతం వసూలు చేశారు. జీఎస్టీ అంటూ మరో రూ.300 వేశారు. మొత్తంగా ఒక గ్రాము కాసుకు 7,350 బిల్లు వేశారు. ఇక ఆభరణాలు కొనేవారి గురించి చెప్పనక్కర్లేదు. అన్ని జ్యూవెలరీ దుకాణాలు కిటకిటలాడాయి. బిల్లు చెల్లించడానికే చాలామందికి అరగంట సమయం పట్టింది.

బదిలీల సందడి

... 5వ పేజీ తరువాయి

రానున్నారు. ఆయన వచ్చిన వెంటనే సీఐల బదిలీలపై కసరత్తు చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ఈ మేరకు కొంతమంది అధికారులతో సీపీ చర్చించినట్టు చెబుతున్నారు. శుక్రవారం రాత్రి లేదంటే శనివారం బదిలీల ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఈ నేపథ్యంలో ఆశావహులు తాము కోరుకున్నచోట పోస్టింగ్ కోసం తమకు సన్నిహితులైన ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.

దులీప్ ట్రోఫీకి విశాఖ క్రికెటర్లు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఆగస్టు 15: దేశవాళీ క్రికెట్‌లో ప్రతిష్ఠాత్మక దులీప్ ట్రోఫీ చాంపియన్‌షిప్ టోర్నీకి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నుంచి నగరానికి చెందిన అంతర్జాతీయ క్రికెటర్ శ్రీకర్ భరత్‌తోపాటు రిక్కీ బుయ్, నితీష్‌కుమార్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ టోర్నీలో పాల్గొనే నాలుగు జట్టకు ఎంపికైన క్రికెటర్ల జాబితాను గురువారం బీసీసీఐ సెలక్షన్ కమిటి ప్రకటించింది. అంతర్జాతీయ సర్క్యూట్‌లో అత్యుత్తమ ఆటగాళ్లతో పాటు ప్రతిభావంతులైన వర్ధమాన క్రికెటర్ల మధ్య జరిగే దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లకు అత్యంత ప్రాధాన్యత ఉంది. వచ్చే నెల ఐదు నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీలో టీమ్-డీకి శ్రీకర్ భరత్, రిక్కీ బుయ్ ప్రాతినిథ్యం వహించనుండగా, నితీష్‌కుమార్ రెడ్డి టీమ్-బీకి ఆడనున్నాడు.

డా.కేవీ రమణకు నేషన్ బిల్డర్స్ అవార్డు

కంచరపాలెం, ఆగస్టు 15: ప్రతిష్ఠాత్మకమైన ఐ 2ఓఆర్ నేషన్ బిల్డర్స్ అవార్డును స్థానిక కెమికల్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు కె.వి.రమణ గురువారం అందుకున్నారు. ఎడ్యుకేషన్‌లో అద్భుత నైపుణ్యాలను ప్రదర్శించడం , ప్రమాణాలను మెరుగుపరచడం వంటి అంశాల్లో గుర్తింపుగా అవార్డు వరించింది. ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్గనైజ్డ్ రీసెర్చ్ (ఐ2 ఓఆర్) సంస్థ డైరెక్టరు డా.ఎస్.నెగీ,హెడ్ తన్విర్‌సింగ్‌ల నుంచి రమణ ధ్రువపత్రాన్ని అందుకున్నారు.

ఘనంగా మోక్షారోపణ మహోత్సవం


దేవమాత తేరుతో క్రైస్తవులు

జ్ఞానాపురం, ఆగస్టు 15: దేవమాత మోక్షారోపణ మహోత్సవం వైభవంగా జరిగింది. దివ్యబలిపూజ నిర్వహించి పొలిమేర జయరావు జాతీయజెండా ఆవిష్కరించారు. విశ్వాసులు పునీతపేతురు దేవాలయంలో ప్రార్థనలు చేశారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఫాదర్ జోన్నాడ జాన్‌ప్రకాశ్, డాక్టర్ ఎం.ప్రకాశ్, డి. బాలశౌరి, కె.పాల్‌భూషణ్ పాల్గొన్నారు.

రాజ్‌భవన్‌లో చెస్ క్రీడాకారిణి మీనాక్షి


మీనాక్షిని అభినందిస్తున్న ముఖ్యమంత్రి

విశాఖపట్నం (స్పోర్ట్సు): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరానికి చెందిన అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి కొలగొట్ల అలన మీనాక్షికి అరుదైన గౌరవం దక్కింది. రాజ్‌భవన్‌లో శౌర్య అవార్డు గ్రహీతలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవ విందులో పాల్గొంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లతో కలిసి విందు చేసింది. ఈ సందర్భంగా ఆమెను సీఎం చంద్రబాబు ఆశీర్వదించారు.

'రెల్లి సామాజికవర్గానికి న్యాయం చేయాలి'

మహారాణిపేట, ఆగస్టు 15: త్వరలో చేపట్టనున్న ఎస్సీల వర్గీకరణలో రెల్లి సామాజిక వర్గానికి న్యాయం చేయాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రెల్లి వీధి అంబేడ్కర్ కల్యాణ మండపంలో ఎస్సీ వర్గీకరణ అంశంపై రెల్లి ఉపకులాల రాష్ట్ర నాయకుల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇటీవల ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు వర్గీకరణ చేసే అధికారం ఉందని తీర్పునిచ్చిందని, అయితే దశాబ్దాలుగా రెల్లీలు వెనుకబడి ఉన్నారని వర్గీకరణలోనైనా న్యాయం జరగాలని కోరారు. ఎస్సీలు అంటే మాల మాదిగలనే అన్నట్లుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో రెల్లి జనాభా తక్కువగా చూపించి ఒక్క శాతం ఇచ్చారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు సమస్యలు వివరించి హక్కుల సాధనకు కృషి చేయాలని తీర్మానించారు. సమావేశంలో డాక్టర్ డి.ఆడమ్స్, చెన్నా జానీకిరామ్ వై.శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు, పొడుగుకుమార్. వడ్డాది మధు సురేంద్ర బంగారు రవిశంకర్, వరి కుమార్, ఆకుల మాలతి, నీలాపు వెంకటరావు, వడ్డాది సరోజని, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లకు శ్రావణ శోభ

» జగదాంబ జంక్షన్ నుంచి కురుపాం మార్కెట్ వరకు రద్దీ

జగదాంబ కూడలి, ఆగస్టు 15: వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గురువారం నగరంలోని ప్రధాన మార్కెట్లు కిటకిటలాడాయి. సామగ్రి ధరలు రెట్టింపు కావడంతో నగరవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పూల ధరలకు రెక్కలు వచ్చాయి. 50 గ్రాముల విడి పూలు రూ.60కి అమ్మకాలు సాగాయి. పూల దండల ధరలు రూ.150 నుంచి రూ.500 వరకు పలికాయి. అరటిపండ్లు డజను రూ.100, దానిమ్మ జత రూ.150 బత్తాయి డజను రూ.300, యాపిల్ జత రూ.100, ద్రాక్ష కేజీ రూ.200 వరకు విక్రయించారు. అరటి, తమలపాకులు, మామిడి ఆకుల ధరలు పెంచడంపై కొనుగోలుదారులు అసహనం వ్యక్తం చేశారు. పండగ సందర్భంగా పూజా సామగ్రి ధరలను విపరీతంగా పెంచి అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పూజకు బంగారు కాసులు తప్పనిసరి కావడంతో వాటి విక్రయాలు జోరందుకున్నాయి. ప్రారంభ ధర రూ.3,500 ఉంది. బంగారం ధర పెరగడం కారణంగా కాసుల ధరలు పెరిగాయని కురుపాం మార్కెట్ వ్యాపారులు తెలిపారు.

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా నూతన వస్త్రాలు ధరించేందుకు మహిళలు ఆసక్తి చూపుతారు. దీంతో వస్త్ర వ్యాపారం జోరుగా సాగింది.పుట్‌పాత్, రెడీమేడ్, షాపింగ్ మాల్స్ వద్ద మహిళల సందడి కనిపించింది. పూర్ణామార్కెట్ పందుంపుల్ల సందులో అమ్మవారి పూజల్లో వినియోగించే అలంకరణ చీరల కోసం కొనుగోలుదారులు బారులు తీరారు. ఈ నేపథ్యంలో రహదారులన్నీ రద్దీగా మారాయి. జగదాంబ జంక్షన్‌లో ట్రాఫిక్ ఇబ్బందులతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడ్డారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాచ్‌హౌస్, లేపాక్షి వద్ద రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు సాగించడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. పూర్ణామార్కెట్ వద్ద వన్‌టౌన్ పోలీసులు ముందస్తు చర్యలతో ట్రాఫిక్ కష్టాలు తప్పాయి.


కొనుగోలుదారులతో రద్దీగా పూర్ణా మార్కెట్



జస్టిస్ జేకే మహేశ్వరికి స్వాగతం పలికిన జిల్లా న్యాయమూర్తులు

సుప్రీంకోర్టు న్యాయమూర్తికి స్వాగతం

గోపాలపట్నం, ఆగస్టు 15: నగర పర్యటనలో భాగంగా విశాఖ విచ్చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జేకే మహేశ్వరికి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. గురువారం సాయంత్రం ఢిల్లీ నుంచి విశాఖ చేరుకున్న ఆయనకు విశాఖ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, జాయింట్ పోలీస్ కమిషనర్ కె.ఫకీరప్ప, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్‌తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పలువురు న్యాయమూర్తులు స్వాగతం పలికారు.

రక్తదాన శిబిరానికి మంచి స్పందన

పెందుర్తి, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాయి హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం పెందుర్తిలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి మంచి స్పందన వచ్చింది. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు దాడి శ్రీను ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడారు. రక్తదాతలు ప్రాణదాతలతో సమానమన్నారు. ఈ సందర్భంగా 52 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైసీపీ వార్డు అధ్యక్షుడు దాడి ఉమామహేశ్వరరావు, ట్రస్టు సభ్యులు ఎస్.గణేశ్, దాడి సురేశ్, కె.నవీన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పోత్సాహకాలు



విద్యార్థికి నగదు పోత్సాహకం అందజేస్తున్న దృశ్యం

పెందుర్తి, ఆగస్టు 15: అక్షర భారతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పదో తరగతిలో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు సరిపల్లి జెడ్పీ పాఠశాలలో గురు వారం నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు నెల్లూరు ప్రసాద్ (జేసీబీ) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు వి.అనిల్ గౌతమ్, టి.శ్రావణి, సీహెచ్ సాయిలక్ష్మి ప్రియాంకలకు రూ.20 వేలు, రూ 15 వేలు, రూ.10 వేలు చొప్పున అందజేశారు. సరిపల్లి జెడ్పీ పాఠశాలలో టెన్త్‌లో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు రూ.పది వేలు, ఐదుగురు విద్యార్థులకు రూ.ఐదు వేల నగదును అందించారు. అలాగే మాజీ సైనికులు కోడిగుడ్ల శ్రీను, కె.జగదీశ్వరావు, బొడ్డు రామ్మూర్తి, జి.కృష్ణలను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గొర్లె రామకృష్ణ జగన్నాథం. పాఠశాల కమిటీ చైర్మన్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలివే..

గోపాలపట్నం, ఆగస్టు 15: ఫీడర్ల నిర్వహణ పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ జోన్-3 ఈఈ పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా సుసర్ల కాలనీ, సీతారామరాజు నగర్, రెడ్డి వీధి, గాంధీ నగర్, గవరవీధి, ఇందిరాప్రియదర్శిని కాలనీ, ఎన్ఏడీ ఎస్సీ కాలనీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

లైబ్రరీ ఏర్పాటుకు రూ.65 వేలు విరాళం

అక్కిరెడ్డిపాలెం, ఆగస్టు 15: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని టీడీపీ నాయకుడు నాయకులు గోపిశెట్టి ఆదినారాయణ అన్నారు. అక్కిరెడ్డిపాలెం హైస్కూల్‌లో గ్రంథాలయం ఏర్పాటుకు ఆయన రూ.65 వేల విరాళాన్ని ప్రధానోపాధ్యాయురాలు ఎంఎల్ఎస్ కాంతానికి గురువారం అందజేశారు. పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ నాయకులు కనకారావు, సంగ్రాన నూకరాజు, బొడ్డు రమణ, సర్వసిద్ధి అనంత లక్ష్మి, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **తంగలాన్ :** శారద, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి).
- **మిస్టర్ బచ్చన్ :** కామేశ్వరి, మెలోడి, శరత్, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), కన్య, విశేష్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం).
- **ఆయ్ :** రమాదేవి, వెంకటేశ్వర-2, కిన్నెర, శ్రీనరసింహ (గోపాలపట్నం).
- **కమిటీ కుర్రోళ్ళు :** శ్రీవెంకటేశ్వర, మోహిని (గాజువాక),
- **తుఫాన్ :** జగదాంబ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-1 (గాజువాక), ,అరుణ (పెదగంట్యాడ).
- **భవనమ్ :** లక్ష్మి (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి),
- **సింబా :** జగదాంబ, మోహిని (గాజువాక)
- **సంఘర్షణ :** క్రాంతి
- **శివం భజే :** లక్ష్మీకాంత్ (గాజువాక)
- **రాయన్ :** సంగం, శ్రీకన్య-2 (గాజువాక)
- **కల్కి :** శ్రీరామ, సప్తగిరి(తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 42, టమాటా 26, వంకాయలు (తెలుపు) 40, వంకాయలు (నలుపు) 52, బెండకాయలు 20, పచ్చిమిర్చి 52, కాకరకాయలు 34, బీరకాయలు 30, ఆనపకాయ 16, కాలీఫ్లవర్ 38, క్యాబేజీ 26, క్యారెట్ 28, దొండకాయలు 36, బంగాళదుంపలు 36, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 40, అల్లం (పాతది) 145, బరబాటి 30, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 82, గోరుచిక్కుడు 36, దోసకాయ 22, వెల్లుల్లి (పెద్దవి) 195, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 56, పొటల్స్ 34, కీరదోస 30, కాప్సికమ్ 58, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 44, కంద 58, దేముడుచిక్కుడు 84, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 34, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 30, కర్ర పెండలం 28, మామిడి అల్లం 70, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	490
విజయనగరం	494
శ్రీకాకుళం	494

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	80
ఫారం ధర	--	100
విత్ స్కిన్	--	170
స్కిన్‌లెస్	--	180


మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..



గోపాలపట్నంలోని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయ ఆవరణలో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే గణబాబు, తదితరులు



ఆటోనగర్‌లోని ఐలా కార్యాలయంలో జెండా ఎగురవేసిన చైర్మన్ సత్యనారాయణరెడ్డి



షిప్‌యార్డులో మాట్లాడుతున్న సీఎండీ హేమంత్ ఖత్రి



కణితిలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో వివిధ వేషధారణలో పాల్గొన్న చిన్నారులతో తెలుగుదేశం పార్టీ నాయకులు

స్వాతంత్ర్య సంబరం

వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల పతాకం



పతాకావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్‌భట్



గోపాలపట్నం కార్యాలయంలో జెండా ఆవిష్కరించాక సిబ్బందితో తహసీల్దార్ సీహెచ్‌వీ రమేశ్

మహా నగరంలో జెండా పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కర్మాగారాలు, తదితర చోట్ల ఉదయాన్నే జాతీయ పతాకాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పలుచోట్ల ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అమితంగా ఆకట్టుకున్నాయి.



పెందుర్తిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు



మువ్వన్నెల పతాకానికి గౌరవ వందనం చేస్తున్న ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ అబ్రహం వరుగీస్



భెల్ హెచ్‌పీవీపీలో జెండాకు సల్యూట్ చేస్తున్న ఈడీ జితేందర్‌రెడ్డి, తదితరులు



వీఎస్ఈజెడ్‌లో పతాకావిష్కరణ చేసిన డీసీ ఎం.శ్రీనివాస్



వాసీలో జెండా ఎగురవేసిన అనంతరం మాట్లాడుతున్న అధ్యక్షుడు సజ్జ పాండురంగ ప్రసాద్



యాపిల్ స్కూల్‌లో విద్యార్థినికి నగదు బహుమతిని అందజేస్తున్న నేవీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అండ్ సీఈ సురేశ్ రామనాథన్



జెండాకు సల్యూట్ చేస్తున్న హెచ్‌పీసీఎల్ ఈడీ రామకృష్ణన్

గాజువాక, ఆగస్టు 15: ఇక్కడి టీడీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ జెండా ఎగురవేయగా పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ కార్యదర్శి జెర్రిపోతుల ముత్యాలు, 67వ వార్డులో పలు చోట్ల కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, చైతన్య మహిళా కళాశాలలో కరస్పాండెంట్ విజయలక్ష్మి జెండా ఆవిష్కరించారు. నడుపూరులోని గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, కార్మిక నాయకులు మంత్రి శంకర్ నారాయణ, నారాయణ మూర్తి పూలమాల వేశారు. స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్ బద్రీ నారాయణ జెండా ఎగురవేశారు.

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ త్రిష్నా మైదానంలో సీఎండీ అతుల్‌భట్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాంట్‌ను ప్రగతిపథంలో నడిపించేందుకు అందరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి, ప్లాంట్ పరిస్థితి, ముందున్న సవాళ్లు, కర్మాగారం ప్రగతి కోసం చేయాల్సిన కృషి గురించి వివరించారు. అనంతరం సీఐఎస్ఎఫ్ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. డైరెక్టర్లు ఎస్‌సీ పాండే, గణేశ్, ప్రసాద్, వీస్టీల్ మహిళా సమితి అధ్యక్షురాలు నఫూర్‌భట్, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అత్తార్ మహ్మద్, హనీఫ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే స్టీల్‌ప్లాంట్ ఇంటక్ కార్యాలయంలో మంత్రి రాజశేఖర్, నీరుకొండ రామచంద్రరావులు, వైఎస్సార్‌టీయూసీ కార్యాలయంలో మస్తానప్ప, ఏఐటీయూసీ కార్యాలయంలో డి.ఆదినారాయణ, కేఎస్ఎన్ రావు జెండా ఎగురవేశారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ సమీర్‌కుమార్ పాండే, శ్రిష్టి వరల్డ్ స్కూల్‌లో డైరెక్టర్ సుశీలరాణి, డిపాల్ స్కూల్‌లో ఎన్ఆర్‌డీసీ ఆర్ఎం అజయ్‌కుమార్ సాహూ, డీఏవీ స్కూల్‌లో జీఎం మధుసూదన్, కేవీలో ప్రిన్సిపాల్ వంశీకృష్ణలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

పెదగంట్యాడ: నడుపూరు ఉన్నత పాఠశాల, దుర్గవానిపాలెం, సీతానగరం, గొడ్డువానిపాలెం, నెల్లిముక్కు, ప్రాథమిక పాఠశాలల్లో కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. 65వ వార్డు పరిధి ప్రియదర్శిని కాలనీ, సంజీవగిరి కాలనీ, భానోజీతోట ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు జెండాలు ఎగురవేశారు. అలాగే పోతిన సన్యాసిరావు భవన్‌లో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏజే స్టాలిన్ జెండా ఆవిష్కరించారు. పారిశ్రామికవాడ కార్మిక యూనియన్ కార్యాలయ అధ్యక్షుడు తిప్పల నితీశ్‌రెడ్డి జెండా ఎగురవేశారు.

పెందుర్తి: ఇక్కడి మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగం వల్లే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, ఎంపీపీ మధుపాడ నాగమణి, తదితరులు పాల్గొన్నారు. పెందుర్తి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏడీఈ సిరికి అప్పన్నబాబు జెండా ఎగురవేశారు. పలువురి లైన్‌మెన్లకు అవార్డులు అందజేశారు. ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ టి.థియోఫిలస్, చినముషిడివాడ రైల్వే విహార్ కాలనీలో కాంగ్రెస్ నాయకుడు విన్నకోట రాము, శాంతి నగర్ పాఠశాల, పీఎఫ్ కాలనీ, సుజాతనగర్ కాలనీ, నరవానిపాలెం, హమ్సీనగర్, వెంకటాద్రినగర్‌లలో జరిగిన కార్యక్రమాల్లో కార్పొరేటర్ శేనాపతి వసంత జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. రాంపురంలో సాధన పబ్లిక్ పాఠశాలలో మాజీ జెడ్పీటీసీ రెడ్డి నారాయణరావు, శాఖా గ్రంథాలయంలో సీఐ ఎల్.రామకృష్ణ జెండాలు ఎగురవేశారు.

పెందుర్తి-రూరల్: మండలంలోని చింతల అగ్రహారం జడ్పీ హై స్కూల్‌లో హెచ్ఎం నాగమణి ఆధ్వర్యంలో విద్యా కమిటీ చైర్మన్ బొడ్డేటి నూకరాజు జాతీయ జెండా ఎగురవేశారు. సర్పంచ్ దాడి గోపి అప్పలనాయుడు, జనసేన నాయకుడు కర్రి శివ, తదితరులు పాల్గొన్నారు. సుజాతనగర్ గ్రంథాలయం వద్ద, సీనియర్ సిటిజన్స్ కార్యాలయం వద్ద కార్పొరేటర్ మమ్మన దేముడు జెండా ఆవిష్కరించారు.

గోపాలపట్నం: టీడీపీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే పి.గణబాబు మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దేశసేవలో భాగస్వాములై దేశభక్తిని చాటాలని కోరారు. అలాగే ఎన్ఎస్‌టీఎల్‌లో డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వరుగీస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎందరో మహనీయుల త్యాగానికి ప్రతిఫలంగా లభించిన స్వాతంత్ర్య ఫలాన్ని కాపాడుకోవాలన్నారు. ఎయిర్‌పోర్టులో డైరెక్టర్ రాజారెడ్డి జెండా ఎగురవేశారు. సీఐఎస్ఎఫ్, ఎయిర్‌పోర్టు సిబ్బంది హైవేపై హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ సురేశ్, సింహాచలం రైల్వే స్టేషన్‌లో స్టేషన్ ఇన్‌చార్జి రమేశ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గోపాలపట్నం జెడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం వేణుగోపాలరావు, బంక్ కూడలిలోని అల్లూరి సీతారామరాజు ఆటో స్టాండ్ వద్ద ఎమ్మెల్యే పి.గణబాబు, నరవలో మాజీ సైనికోద్యోగుల సంఘ ప్రతినిధులు, జామియా ఇస్లామియా అష్రఫుల్ ఉలూమ్ మదర్సాలో సంస్థ ప్రిన్సిపాల్ మోతీవుర్రెహ్మాన్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

కూర్మన్నపాలెం: వీఎస్ఈజెడ్ ప్రాంగణంలో డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పాళ్ల శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విశిష్ట సేవలందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

సంస్థ జేడీసీ రోషిణి అపరంజి కొరాటి, జేడీ ఆర్‌పి ప్రవీణ్ కుమార్, ప్రత్యేక అధికారి వరప్రసాద వర్మ, తదితరులు పాల్గొన్నారు. దువ్వాడ సమీపంలోని సినర్జీస్ కర్మాగారంలో చీఫ్ ఫైనాన్స్ అధికారి జయరామ్, ఆటోనగర్‌లోని ఏపీఐఐసీ, ఐలా కార్యాలయంలో చైర్మన్ సతనారాయణరెడ్డి (రఘు), కమిషనర్ కె.జయచంద్ర జెండా ఎగురవేశారు. అనంతరం వారు ఐలా భవనంలో మొక్కలు నాటారు. అలాగే వాసీవా కార్యాలయంలో సూక్ష్మ, చిన్న పరిశ్రమల అధ్యక్షుడు సజ్జ పాండురంగప్రసాద్ జెండా ఎగురవేశారు. ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, కోశాధికారి పరుచూరి ప్రభాకరరావు, ఐలా మాజీ చైర్మన్లు ఎన్.శేషగిరిరావు, చీకటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. దువ్వాడ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐలు ఎర్రంనాయుడు, నాగరాజు పతాకావిష్కరణ చేశారు.

ఆటోనగర్: స్థానిక యాపిల్ ఐ స్కూల్, టీఎస్సార్ టీబీకే కళాశాలలో నేవల్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అండ్ చీఫ్ ఇంజనీర్ బి.సురేశ్ రామ్‌నాథన్, కాలేజీ చైర్మన్ తలశిల బలరామకృష్ణ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సురేశ్ రామ్‌నాథన్ మాట్లాడుతూ దేశ సైనికుల జీవిత గాథలను, స్వాతంత్ర సమరయోధుల గురించి విద్యార్థులకు వివరించారు. కళాశాల కరస్పాండెంట్ తలశిల ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎస్ విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు. కూర్మన్నపాలెంలోని రామకృష్ణా పబ్లిక్ స్కూల్‌లో రిటైర్డ్ జడ్జి డి.ధర్మారావు జెండా ఆవిష్కరించారు. టెన్త్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు లోహిత, హర్షిణిలకు నగదు బహుమతులు అందజేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్, సూల్ డైరెక్టర్ వాసుదేవరావు, ప్రిన్సిపాల్ లలితకుమారి, తదితరులు పాల్గొన్నారు. అలాగే తిరుమలనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కణితి కాళింగుల వీధిలో బొండా జగన్, 70వ వార్డు ఎల్‌వీ నగర్‌లో స్థానిక నాయకులు దేనంకొండ కృష్ణంరాజు, పావని, కణితి జెడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం సూర్యప్రకాశ్, ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అధ్యక్షుడు కరణం కనకారావు, 71వ వార్డు శ్రీనగర్, శ్రీరామ్‌నగర్, సుందరయ్య కాలనీ ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర వీవర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు జెండా ఆవిష్కరించారు.

వేపగుంట: జీవీఎంసీ వేపగుంట జోనల్ జెడ్సీ ఎస్.హైమావతి జెండా ఎగురవేశారు. నంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. సూపరింటెండెంట్ పీఎస్ ఆర్.మూర్తి, ఆర్‌వో నారాయణరావు, ఏఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. 93వ వార్డు శ్రీనివాసనగర్ శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ భవనంలో, బాలాజీ గార్డెన్స్ పార్కు, వరలక్ష్మీ అపార్ట్‌మెంట్ పార్కు, సాయిమాధవనగర్ పార్కు, గణేష్‌నగర్‌లో కార్పొరేటర్ కన్నా జెండాలు ఎగురవేశారు. అలాగే వేపగుంట హైస్కూల్‌లో 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించి, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వేపగుంట వాకర్స్ క్లబ్, ప్రాథమిక పాఠశాల, నాయుడుతోట భాష్యం స్కూల్‌లో ఆయన జెండా ఎగురవేశారు. సేనాతివానిపాలెం ప్రాథమిక పాఠశాలలో స్కూల్ కమిటీ కో-ఆప్షన్ సభ్యుడు బొబ్బర నరసింహనాయుడు, నాయుడుతోట శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రిలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణ కుమార్ మువ్వన్నెల పతాకాలను ఆవిష్కరించారు.

ఎన్.ఎ.డి.జంక్షన్: గోపాలపట్నంలోని తమ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్‌వీ రమేశ్ జెండా ఎగురవేశారు. కాకానీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గణబాబు, మర్రిపాలెం రైతు బజారులో వుడాకాలనీ అధ్యక్షుడు ఎం.వాసుదేవరావు, మర్రిపాలెం వుడా కాలనీలో గణబాబు జెండాలు ఎగురవేశారు. త్రోబాల్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

మల్కాపురం: హెచ్‌పీసీఎల్‌లో రిఫైనరీ ఈడీ ఆర్.రామకృష్ణన్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఐఎస్ఎఫ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అలాగే కోరమాండల్ ఎరువుల కర్మాగారంలో సంస్థ ముఖ్య అధికారి జ్ఞానసుందరం, షిప్‌యార్డులో సంస్థ సీఎండీ హేమంత్ ఖత్రి మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేశారు. సంస్థ ప్రగతి కోసం అందరూ సమష్టి కృషి చేయాలని ఆయన కోరారు. శ్రీహరిపురంలో విశ్రాంతి ఉద్యోగుల భవనం వద్ద, పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే గణబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. 40, 58 నుంచి 63వ వార్డులో కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, గులిగిందల లావణ్య, పుర్రె పూర్ణశ్రీ సురేశ్, పీవీ సురేశ్, కొణతాల సుధ, బల్ల లక్ష్మణరావు, గల్లా పోలిపిల్లి (చిన్న) జెండా ఎగురవేశారు. పోర్టు ఎగ్జిమ్ ఏరియాలో విశాఖపట్నం లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ జీసీ జీవరత్నం ఎగురవేయగా రోడ్డు ట్రాన్స్‌పోర్టు అధికారి జె.రామ్‌కుమార్, ఎంవీఐ ఎం.బుచ్చిరాజు, సీఐలు విద్యాసాగర్, షణ్ముఖరావు, తదితరులు పాల్గొన్నారు. 59వ వార్డు లక్ష్మీనగర్‌లో బీజేపీ నాయకుడు కె.విజయ్‌బాబు ఆధ్వర్యంలో ఏఎస్ఐ కోటేశ్వరరావు, ఇక్కడి గ్రామ మండలి వద్ద సీపీఐ నాయకుడు సత్యాంజనేయ జెండా ఎగురవేశారు. శ్రీహరిపురం జోన్-5 మైదానంలో కోరమాండల్ ఎరువుల కర్మాగారం ముఖ్య అధికారి రెడ్డిపల్లి శ్రీనివాస్, 63వ వార్డు క్రాంతినగర్‌లో సీపీఎం నాయకుడు ఎం.జగ్గునాయుడు, మల్కాపురంలో 30 అడుగుల జెండా కర్ర వద్ద ఇంటక్ నేత భోగవిల్లి నాగభూషణం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

అక్కిరెడ్డిపాలెం: భెల్ హెచ్‌పీవీపీలో సీనియర్ కార్మికుడు యు.ఆనందరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.జితేందర్‌రెడ్డి విద్యార్థులు, సెక్యూరిటీ, అగ్నిమాపక దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లాభాల బాట పట్టిన సంస్థను మరింత ప్రగతిపథంలోకి తీసుకువెళ్లేందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. అలాగే తుంగ్లాం, చుక్కవానిపాలెం, నాతయ్యపాలెం కాలనీల్లో కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, స్థానిక హైస్కూల్‌లో స్కూల్ కమిటీ చైర్మన్ కనకారావు జెండా ఎగురవేశారు. అలాగే మింది హైస్కూల్‌లో, గ్రంథాలయం వద్ద పంద్రాగస్టు వేడుకలను నిర్వహించారు.



రామకృష్ణా స్కూల్‌లో విద్యార్థులతో రిటైర్డ్ జడ్జి డి.ధర్మారావు, తదితరులు



జోన్-8 కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న జెడ్సీ హైమావతి

శ్రావణ సందడి

వరలక్ష్మీ వ్రతం నేపథ్యంలో నింగికెగసిన పూజా సామగ్రి ధరలు



కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న గాజువాక ప్రధాన మార్కెట్

గాజువాక/కూర్మన్నపాలెం, ఆగస్టు 15: శ్రావణ మాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నేపథ్యంలో గురువారం కొత్త గాజువాక ప్రధాన మార్కెట్‌తో పాటు కూర్మన్నపాలెం, వడ్లపూడి, శ్రీనగర్ మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. అయితే పూజా సామగ్రి ధరలు ఆకాశాన్ని తాకడంతో కొనుగోలుదారులు బెంబేలెత్తిపోయారు. పూజా సామగ్రి కొనుగోలుకు వచ్చిన వారితో కొత్త గాజువాక ప్రధాన మార్కెట్ ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీగా కనిపించింది. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. కాగా అరటిపండ్లు సైజులు బట్టి డజను రూ.80 నుంచి రూ.120, కొబ్బరికాయలు సైజును బట్టి రూ.20 నుంచి రూ.60, పువ్వులు పావు కిలో రూ.150 నుంచి రూ.200 మధ్య ధరల్లో విక్రయించారు. దానిమ్మ పండ్లు, యాపిల్స్ కిలో 300 రూపాయలు పైమాటే పలికాయి. ఒక్కో కలువ పువ్వు రూ.30, జామకాయలు డజను రూ.100 నుంచి రూ.200, ఆరెంజ్ డజను రూ.250 నుంచి రూ.300, ద్రాక్ష కిలో రూ.200 నుంచి రూ.300 వరకు ధరలు పలుకుతున్నాయి. వరలక్ష్మీదేవి వ్రతానికి ఇవన్నీ తప్పనిసరి కాబట్టి కొనుగోలు చేయక తప్పలేదని పలువురు కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రశంసాపత్రం అందుకున్న ఐలా కమిషనర్ జయచంద్ర



మంత్రి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న జయచంద్ర

ఆటోనగర్, ఆగస్టు 15: ఏపీఐఐసీ, ఐలాలో ఉత్తమ సేవలందించినందుకు గాను ఐలా కమిషనర్ కె.జయచంద్రకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీస్ బ్యారెక్స్‌లో రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఏపీఐఐసీలో ఇంజనీరింగ్ విభాగంలో మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవంతో అనతికాలంలోనే ఆటోనగర్‌లోని దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వల్లే జయచంద్రకు ప్రశంసాపత్రం లభించిందనీ ఐలా ప్రతినిధులు రఘు, కొల్లి ఈశ్వరరావు, చీకటి సత్యనారాయణ, పద్మావతి, తదితరులు పేర్కొన్నారు.

సాయినాథునికి ఎమ్మెల్యే గణబాబు పూజలు

మల్కాపురం, ఆగస్టు 15: శ్రీహరిపురం మహాత్మాగాంధీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయానికి గురువారం పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పాలాభిషేకం చేశారు. ఆయన వెంట అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అదేవిధంగా గురువారాన్ని పురస్కరించుకుని పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి సాయిబాబాను దర్శించుకున్నారు. నిర్వాహకులు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

శ్రీవారిని దర్శించుకున్న సినీ గేయ రచయిత భువనచంద్ర



ఆలయ ఆవరణలో భువనచంద్ర

పెందుర్తి, ఆగస్టు 15: ఇక్కడి వెంకటాద్రి శిఖరంపై కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని గురువారం సినీ గేయ రచయిత భువనచంద్ర సందర్శించారు. ఆయనకు ఆలయ వర్గాలు సంప్రదాయకబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గర్భాలయంలో శ్రీవారికి ప్రత్యేక పూజలు చేశారు. వెంకటాద్రి ఆలయ ప్రాశస్త్యాన్ని తెలుసుకున్నారు. ఆధ్యాత్మికత, మహిమాన్వితం కలబోసిన వెంకటాద్రి సందర్శన పాపహరణం అన్నారు.

బాలాజీ దివ్యక్షేత్రంలో తిరుప్పావడ సేవ



తిరుప్పావడ సేవలో పాల్గొన్న భక్తులు

అక్కిరెడ్డిపాలెం, ఆగస్టు 15: షీలానగర్ ఎన్టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో గురువారం తిరుప్పావడ సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దివ్యక్షేత్రంలోని శ్రీవారికి వేదపండితులు పంచామృతాలతో అభిషేకించాక ప్రత్యేక పువ్వులు, ఆభరణాలతో అలంకరించారు. అనంతరం సుమారు 30 కిలోల పులిహోరను స్వామివారి ముంగిట ప్రత్యేక వేదికపై శ్రీవారి ఆకారంలో అమర్చి, దానిపై పలు రకాల పండ్లు, పూలతో సుందరంగా తీర్చిదిద్ది నైవేద్యంగా సమర్పించారు. ఆ తర్వాత భక్తులకు స్వామివారి నేత్ర, నిజరూప దర్శన భాగ్యాన్ని కల్పించారు. పాలక మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


సీతంపేట: స్వాంతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్


బీజేపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



ప్రతిజ్ఞ చేయిస్తున్న కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

అక్కయ్యపాలెం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రేటర్ 26వ వార్డులో కార్పొరేటర్ ముక్కా శ్రావణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముక్కా ముత్యాలనాయుడు, కిశోర్‌కుమార్, లక్ష్మణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎం ఆర్.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. పీడీ ఎ.సునంద్ ఆధ్వర్యంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ వంగల అప్పలరాజు, వైస్ ఛైర్‌పర్సన్ బోనెల ఉషారాణి, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఎన్‌సీసీ క్యాడెట్ల మార్చ్‌ఫాస్ట్ ఆకర్షణగా నిలిచింది. ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పి.అప్పలనాయుడు, నాగమణి, సబీనా, కృష్ణవేణి, ఉపాధ్యాయులు మాణిక్యం, జ్యోతి, రామలక్ష్మి, ఎ.సునంద్, పద్మలత, నిర్మల, కిశోర్, ధర్మారావు పాల్గొన్నారు. జగ్గారావు బ్రిడ్జి వివేకానంద ఆస్పత్రిలో జాతీయ పతాకాన్ని జనసేన ఉత్తర ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్ ఆవిష్కరించారు. బోడసింగ్ శ్రీధర్, కనకరాజు, బాలాజీ, అన్వర్, సంపత్, నవీన్, మనోజ్ పాల్గొన్నారు. రైల్వేన్యూకాలనీలో దక్షిణ టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ జెండా ఎగుర వేశారు. అకిరెడ్డి జగదీష్, వెంకటరమణారావు, రామకృష్ణ, శ్రీకృష్ణ, జుబేరు, కాశీప్రసాద్, రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్పొరేటర్ గొలగాని వీరారావు పలు ప్రాంతాల్లో జెండాను ఆవిష్కరించి, పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీశివప్రసాద్, రమణారావు, గురునాథ్ పాల్గొన్నారు. నరసింహనగర్ రైతుబజారులో ఎస్టేట్ అధికారి పి.చిన్నబాబు జాతీయ పతాకాన్నిఆవిష్కరించారు. సన్యాసిరావు, ఆదినారాయణ, దేవి తదితరులు పాల్గొన్నారు. పోర్టు ట్రస్టు ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో అధ్యక్షుడు గొర్లె చందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గురుప్రసాద్, వెంకటరావు, ఫ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శంకువాని పాలెంలోని వాగ్దేవి పాఠశాలలో బీవీపీ ప్రాంత అధ్యక్షుడు వంకాయ సన్యాసిరాజు జెండా ఎగురవేశారు.

మర్రిపాలెం పరిధిలో...

మర్రిపాలెం: గ్రేటర్ 53వ వార్డు జనసేన అధ్యక్షుడు నీరుకొండ దివాకర్ ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ పార్టీ కన్వీనర్ పసుపులేటి ఉషాకిరణ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈస్ట్రన్ నేవల్ కమాండ్ కేటీబీ ఉద్యోగుల అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు పతాకాన్ని ఆవిష్కరించారు. సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య అధ్యక్షుడు సనపల నారాయణస్వామి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం జరిగింది. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.

ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో...

ద్వారకాబస్‌స్టేషన్: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఫలించాలని, అన్ని రంగాల్లోను ప్రగతి సాధించాలని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ అందవరపు అప్పలరాజు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం కార్యాలయం ఆవరణలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉద్యోగులంతా చిత్తశుద్ధి, క్రమశిక్షణతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. డిప్యూటీ చీఫ్‌ట్రాఫిక్ మేనేజర్ జి.సత్యనారాయణ, పర్సనల్ ఆఫీసర్ జె.తిరుపతి, అమరసింహుడు, వంశీమోహిని, ఉదయశ్రీ, మోహనరావు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కింగ్ జార్జి ఆస్పత్రిలో...

మహారాణిపేట: ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కేజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మెరుగైన సేవలందించిన సిబ్బందికి పతకాలు అందజేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ ఐ.వాణి, డాక్టర్ రాధాకృష్ణ, ఆర్ఎంవోలు ధవళ భాస్కరరావు, వైద్యులు పాల్గొన్నారు.

కంచరపాలెంలో...

కంచరపాలెం: కప్పరాడలో ఎంపీ శ్రీభరత్ జెండా ఎగురవేశారు. గంగన్ననగర్‌లో తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, 48వ వార్డులో వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు బర్మాక్యాంపులో బీజేపీ నాయకురాలు పి.శ్యామలా దీపిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవోలు సోమేశ్వరరావు, దివాకర్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. హెచ్ఎంలు సీహెచ్.కిరణ్‌కుమార్, ఎస్.విజయలక్ష్మి, ఇర్ఫాన్, కళ్యాణి పాల్గొన్నారు.

కార్మిక శాఖ కార్యాలయంలో...


కార్యక్రమంలో డీసీఎల్ సునీత, అధికారులు

అక్కయ్యపాలెం: అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని కార్మిక శాఖ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్మికశాఖ ఉప కమిషనర్ ఎం.సునీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారన్నారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ పరిధిలో...

పూర్ణామార్కెట్: వన్‌టౌన్ పరిధిలో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. వెలంపేట పోస్టాఫీసు, గాజుల వీధి, పూర్ణామార్కెట్, స్క్రాప్ వ్యాపారులు జరిపిన వేడుకల్లో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు జాతీయజెండాను ఆవిష్కరించారు. టీడీపీ కార్యాలయంలో దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, పార్టీ నాయకులు బొచ్చా రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి కూడలి వద్ద టీడీపీ నేతలు మజ్జి త్రినాథ్, వెంకటేశ్వరరావు వాసు తదితరులు జెండా ఎగురవేశారు. కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఈవో శ్రీనివాసులరెడ్డి జెండాను ఎగురవేశారు.

జోన్-5 కార్యాలయంలో...

జ్ఞానాపురం: జ్ఞానాపురం జోనల్ కార్యాలయంలో జెడ్సీ ఆర్‌జీవీ కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సెయింట్ జోసఫ్ మహిళా కళాశాలలో వేడుకలు జరిగాయి. 32వ వార్డు జనసేన పార్టీ కార్యాలయం, రైల్వే స్కూల్, అల్లిపురం మార్కెట్‌లో కార్పొరేటర్ కందుల నాగరాజు, ఎంజీఎం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నాగభూషణం ఆధ్వర్యంలో కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి, 41వ వార్డులో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమా శ్రీధర్ జెండాను ఎగురవేశారు.

మురళీనగర్‌లో...

మాధవధార: స్థానిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాళ్ళపల్లి సత్యనాధం, గుండూరి కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. వైశాఖి పార్కులో అధ్యక్షుడు సనపల వరప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పృథ్వీరాజ్, జగన్నాథం, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, రాఘురామ్, పండా, చంద్రమౌళి పాల్గొన్నారు.

శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో...

సీతమ్మధార: సీతమ్మధార శ్రీప్రకాష్ విద్యానికేత్‌లో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ట్రైనింగ్ ప్లేస్‌మెంట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆర్ వెంకటరావు, బీవీఆర్ చౌదరి జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. విద్యార్థులు పరేడ్ నిర్వహించి సాంస్కృతిక ప్రదర్శలు చేశారు. డైరెక్టర్ చిట్టూరి వాసు పాల్గొన్నారు. ద్వారకానగర్ రవీంద్రభారతి పాఠశాలలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీ నవ్యకిరణ్ చైతన్య జెండాను ఎగురవేశారు. వెంకటేష్, గాయత్రిదేవి, శ్యామల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్ కార్యాలయంలో...

సీతమ్మధార: తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. 93 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. డి.చంద్రం, ప్రసన్నకుమార్, డి.సుమన్ కళ్యాణి, వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్, ఎస్.మసిలామని, జె.శ్రీనివాసరావు, అచ్చి రవికుమార్, మూర్తి, బి.అశోక్‌కుమార్, రమణమూర్తి పాల్గొన్నారు.

వీఎంఆర్‌డీఏలో...


మాట్లాడుతున్న వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్

విశాఖపట్నం: స్వాతంత్ర్యం సాధించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని వీఎంఆర్డీఏ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గాంధీ, నెహ్రూ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఉద్యోగులంతా పారదర్శకంగా పనిచేయాలని కోరారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యదర్శి కీర్తి, ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో...

స్థానిక బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పసుపులేటి ఉషాకిరణ్, శ్యామలదీపిక, కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంలో...

సీతంపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్, శివప్రసాద్‌రెడ్డి, ఉషాకిరణ్, ప్రశాంతి, లక్ష్మిచౌదరి తదితరులు పాల్గొన్నారు. మధురానగర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో బీజేపీ నాయకులు శ్యామల దీపిక జాతీయ జెండాను ఎగురవేశారు.

డాబాగార్డెన్స్: యూనియన్ బ్యాంకు జోనల్ కార్యాలయం ఆవరణలో జోనల్ మేనేజర్ షాలినీ మీనన్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులంతా గొప్పస్థాయిలో ఉండాలని రమాదేవి భానోజీరావు ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం హనుమంతు ప్రభాకర్ అన్నారు. డాబాగార్డెన్స్ జీవీఎంసీ ఆర్‌బీఎంయుపీ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎంఎస్‌ఎం ఛైర్మన్ , వైస్ ఛైర్మన్‌లతో కలిసి ఆయన ఆవిష్కరించారు.


మురళీనగర్‌లో వాకర్స్ జెండా వందనం



జెండా ఆవిష్కరిస్తున్న ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్, అక్కయ్యపాలెం హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు


శ్రీప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థుల ప్రదర్శన


డాబాగార్డెన్స్‌లో మాట్లాడుతున్న హెచ్ఎం ప్రభాకర్

స్వాతంత్ర్యోద్యమంలో ముస్లింల పాత్ర అమోఘం

» విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్


ముస్లింలు నిర్వహించిన సభలో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్, టీడీపీ నాయకులు

జగదాంబ కూడలి, ఆగస్టు 15: స్వాతంత్ర్యోద్యమంలో ముస్లింల పాత్ర మరువరానిదని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. పూర్ణామార్కెట్ వద్ద విశాఖ యంగ్‌మన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య సమరంలో ముస్లింల పాత్ర సభలో ఎంపీ మాట్లాడారు. అనేక పోరాటాల్లో ముస్లింలు పాల్గొన్నారన్నారు. నగరంలో ఇలాంటి సభ నిర్వహించడం అభినందనీయమన్నారు. దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో ముస్లింలు పాల్గొనడం గొప్పవిషయమన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు చిన్న రెహమాన్, షేక్ షరీఫ్, టీడీపీ నేతలు గండి బాబ్జీ, సీతంరాజు సుధాకర్, విల్లూరిభాస్కరరావు, మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ రెహమాన్, మహ్మద్ నజీర్, అబ్దుల్ ఆసీఫ్, నౌషద్, జహంగీర్, మున్నీర్ ఇస్మాయల్, మహమ్మద్ గౌస్, ఆసమ్ ఆమురి, సీఐ ఇలియాస్ అహ్మద్ పాల్గొన్నారు.

18న నగరానికి నీతి ఆయోగ్ సభ్యుడి రాక

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టరు వీకే.సారస్వత్ రెండురోజుల పర్యటన నిమిత్తం ఈనెల 18న నగరానికి రానున్నారు. 19న గీతం విశ్వవిద్యాలయంలో ఐఎస్ఎఫ్‌సీ సదస్సుకు హాజరవుతాయని అధికార వర్గాలు తెలిపాయి.

స్టార్ మిస్ టీన్ ఇండియా విజేతకు అభినందన


కావ్య శీలంను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ మిథు శ్రీనివాసరావు

కంచరపాలెం, ఆగస్టు 15: స్టార్ మిస్ టీన్ ఇండియా 2024 పోటీల్లో విజేతగా స్థానిక న్యూటన్ పాఠశాల పూర్వవిద్యార్థిని కావ్య శీలం ఎంపికవడంతో ఆమెను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. న్యూటన్ పాఠశాలలో 2020-21 బ్యాచ్‌లో పదో తరగతి చదివిన కావ్య ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో నిర్వహించిన స్టార్ మిస్ టీన్ ఇండియా పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి వివిధ రౌండ్స్‌లో విజేతగా నిలిచింది. పోటీలలో వివిధ రాష్ట్రాల నుంచి 35 మంది పాల్గొనగా కావ్య స్టార్ మిస్ షైనింగ్ స్టార్ 2024 బిరుదును కూడా దక్కించుకుంది. గురువారం పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన కావ్యను స్కూల్ కరస్పాండెంట్ బి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ బి.మిధు, ఉపాధ్యాయులు అభినందించి జ్ఞాపికను అందజేశారు.

రాష్ట్రాభివృద్ధికి పునరంకితం

... 5వ పేజీ తరువాయి

చేశారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 100 అడుగుల జాతీయ పతాకంతో సిబ్బంది ప్రదర్శన చేశారు. అనంతరం పలు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శలు నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రముఖులు, అధికారుల వద్దకు మంత్రి స్వయంగా వెళ్లి ఆప్యాయంగా పలకరించారు.

బాగా పనిచేయండి...

ప్రతి ఒక్కరినీ పలకరించి ప్రశంసాపత్రం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ శాఖలకు చెందిన 416 మంది అధికారులు, సిబ్బందికి, విద్యార్థులకు మంత్రి ప్రశంసాపత్రాలు అందజేశారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీఆర్వో మోహన్‌కుమార్, విశాఖపట్నం ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, పలువురు జిల్లా అధికారులు ప్రశంసా పత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ మంత్రి భుజం తట్టి బాగా పనిచేయాలని ప్రోత్సహించారు. మహిళలను ఉద్దేశించి..ఏమ్మా బాగున్నారా.. విధి నిర్వహణలో బాగా పనిచేయాలని కోరడంతో వారంతా ఆనందం వ్యక్తంచేశారు. కాగా జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యులైన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు సంస్థల ప్రతినిధులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇంకా జీవ వైవిధ్యం, పర్యావరణం, తదితర అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు, షార్ట్‌ఫిల్మ్ రూపకర్తలకు మంత్రి ప్రశంసాపత్రాలు అందజేశారు.

కొత్తగా రేషన్ డిపోలు

... 5వ పేజీ తరువాయి

రకరకాల కారణాలతో పలు డిపోలను వైసీపీ నాయకులు/ప్రజాప్రతినిధుల సూచన మేరకు తాత్కాలికంగా డ్వాక్రా సంఘాలకు అప్పగించారు. వీటిలో కొన్నింటిని డ్వాక్రా సంఘాల తరపున బినామీలు నడుపుతున్నారు. గత ఏడాది డీలర్ పోస్టుల భర్తీకి జిల్లా అధికారులు నిర్ణయించగా 36 సంఘాల సభ్యులు కోర్టుకు వెళ్లడంతో నియామకం నిలిచిపోయింది. ఇప్పటికీ జిల్లాలో పలు డిపోలు బినామీల చేతుల్లో ఉన్నాయి. ఇదిలావుండగా కొన్ని డిపోలను చాలాకాలం క్రితం సహకార సంఘాలకు అప్పగించారు. ప్రస్తుతం సహకార సంఘాల పాలకవర్గాలు మారిపోవడంతో డిపోలను కొందరు బినామీలు నిర్వహిస్తున్నారు. బినామీల చేతుల్లో ఉన్న డిపోలకు సరకులు విడుదల సమయంలో ఒరిజినల్ డీలర్ల వేలిముద్రలు తీసుకునేలా అనేక మార్పులు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. కొత్త డిపోల ఏర్పాటుచేసే సమయంలో బినామీలు, డ్వాక్రా సంఘాలు, సహకార సంఘాల చేతుల్లో ఉన్న డిపోలపై సమగ్రంగా విచారణ చేయాలని, తద్వారా ఏర్పడే ఖాళీలను నిరుద్యోగులతో భర్తీ చేయాలని వినియోగదారుల ఫోరం ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

మార్కెట్ కిటకిట

... 5వ పేజీ తరువాయి

చొప్పున విక్రయించారు. అరటి పండ్ల వ్యాపారులైతే మరీ దారుణంగా రేటు పెంచేశారు. డజను చిన్న అరటిపండ్లు రూ.100కు అమ్మారు. రైతుబజార్లలో రూ.70 పెట్టినా ఎవరూ ఆ ధరకు విక్రయించలేదు. ధరలు ఎక్కువైనా మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.

కాసు బంగారం బాగా ఖరీదు

బంగారం ధర గురువారం 22 క్యారెట్లు రూ.6,555గా నిర్ణయించారు. ఒక గ్రాము బరువు కలిగిన కాసు తీసుకుంటే దానికి రూ.7,350 తీసుకున్నారు. దీనికి కూడా తరుగు అంటూ 9 శాతం వసూలు చేశారు. జీఎస్‌టీ అంటూ మరో రూ.300 వేశారు. మొత్తంగా ఒక గ్రాము కాసుకు 7,350 బిల్లు వేశారు. ఇక ఆభరణాలు కొనేవారి గురించి చెప్పనక్కర్లేదు. అన్ని జ్యువెలరీ దుకాణాలు కిటకిటలాడాయి. బిల్లు చెల్లించడానికే చాలామందికి అరగంట సమయం పట్టింది.

బదిలీల సందడి

... 5వ పేజీ తరువాయి

రానున్నారు. ఆయన వచ్చిన వెంటనే సీఐల బదిలీలపై కసరత్తు చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ఈ మేరకు కొంతమంది అధికారులతో సీపీ చర్చించినట్టు చెబుతున్నారు. శుక్రవారం రాత్రి లేదంటే శనివారం బదిలీల ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఈ నేపథ్యంలో ఆశావహులు తాము కోరుకున్నచోట పోస్టింగ్ కోసం తమకు సన్నిహితులైన ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.

దులీప్ ట్రోఫీకి విశాఖ క్రికెటర్లు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఆగస్టు 15: దేశవాళీ క్రికెట్‌లో ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీ చాంపియన్‌షిప్ టోర్నీకి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నుంచి నగరానికి చెందిన అంతర్జాతీయ క్రికెటర్ శ్రీకర్ భరత్‌తోపాటు రిక్కీ బుయ్, నితీష్‌కుమార్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ టోర్నీలో పాల్గొనే నాలుగు జట్టుకు ఎంపికైన క్రికెటర్ల జాబితాను గురువారం బీసీసీఐ సెలక్షన్ కమిటి ప్రకటించింది. అంతర్జాతీయ సర్క్యూట్‌లో అత్యుత్తమ ఆటగాళ్లతో పాటు ప్రతిభావంతులైన వర్ధమాన క్రికెటర్ల మధ్య జరిగే దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లకు అత్యంత ప్రాధాన్యత ఉంది. వచ్చే నెల ఐదు నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీలో టీమ్-డీకి శ్రీకర్ భరత్, రిక్కీ బుయ్ ప్రాతినిధ్యం వహించనుండగా, నితీష్‌కుమార్ రెడ్డి టీమ్-బీకి ఆడనున్నాడు.

డా.కేవీ రమణకు నేషన్ బిల్డర్స్ అవార్డు

కంచరపాలెం, ఆగస్టు 15: ప్రతిష్టాత్మకమైన ఐ 2ఓఆర్ నేషన్ బిల్డర్స్ అవార్డును స్థానిక కెమికల్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు కె.వి.రమణ గురువారం అందుకున్నారు. ఎడ్యుకేషన్‌లో అద్భుత నైపుణ్యాలను ప్రదర్శించడం , ప్రమాణాలను మెరుగుపరచడం వంటి అంశాల్లో గుర్తింపుగా అవార్డు వరించింది. ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ ఆర్గనైజ్డ్ రీసెర్చ్ (ఐ2 ఓఆర్) సంస్థ డైరెక్టరు డా.ఎస్.నెగీ,హెడ్ తన్విర్‌సింగ్‌ల నుంచి రమణ ధ్రువపత్రాన్ని అందుకున్నారు.

ఘనంగా మోక్షారోపణ మహోత్సవం


దేవమాత తేరుతో క్రైస్తవులు

జ్ఞానాపురం, ఆగస్టు 15: దేవమాత మోక్షారోపణ మహోత్సవం వైభవంగా జరిగింది. దివ్యబలిపూజ నిర్వహించి పొలిమేర జయరావు జాతీయజెండా ఆవిష్కరించారు. విశ్వాసులు పునీతపేతురు దేవాలయంలో ప్రార్థనలు చేశారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఫాదర్ జోన్నాడ జాన్‌ప్రకాశ్, డాక్టర్ ఎం.ప్రకాశ్, డి. బాలశౌరి, కె.పాల్‌భూషణ్ పాల్గొన్నారు.

రాజ్‌భవన్‌లో చెస్ క్రీడాకారిణి మీనాక్షి


మీనాక్షిని అభినందిస్తున్న ముఖ్యమంత్రి

విశాఖపట్నం (స్పోర్ట్సు): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరానికి చెందిన అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి కొలగొట్ల అలన మీనాక్షికి అరుదైన గౌరవం దక్కింది. రాజ్‌భవన్‌లో శౌర్య అవార్డు గ్రహీతలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవ విందులో పాల్గొంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లతో కలిసి విందు చేసింది. ఈ సందర్భంగా ఆమెను సీఎం చంద్రబాబు ఆశీర్వదించారు.

'రెల్లి సామాజికవర్గానికి న్యాయం చేయాలి'

మహారాణిపేట, ఆగస్టు 15: త్వరలో చేపట్టనున్న ఎస్సీల వర్గీకరణలో రెల్లి సామాజిక వర్గానికి న్యాయం చేయాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రెల్లి వీధి అంబేడ్కర్ కల్యాణ మండపంలో ఎస్సీ వర్గీకరణ అంశంపై రెల్లి ఉపకులాల రాష్ట్ర నాయకుల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇటీవల ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు వర్గీకరణ చేసే అధికారం ఉందని తీర్పునిచ్చిందని, అయితే దశాబ్దాలుగా రెల్లీలు వెనుకబడి ఉన్నారని వర్గీకరణలోనైనా న్యాయం జరగాలని కోరారు. ఎస్సీలు అంటే మాల మాదిగలనే అన్నట్లుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో రెల్లి జనాభా తక్కువగా చూపించి ఒక్క శాతం ఇచ్చారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు సమస్యలు వివరించి హక్కుల సాధనకు కృషి చేయాలని తీర్మానించారు. సమావేశంలో డాక్టర్ డి.ఆడమ్స్, చెన్నా జానీకిరామ్ వై.శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు, పొడుగుకుమార్. వడ్డాది మధు సురేంద్ర బంగారు రవిశంకర్, వరి కుమార్, ఆకుల మాలతి, నీలాపు వెంకటరావు, వడ్డాది సరోజని, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లకు శ్రావణ శోభ

» జగదాంబ జంక్షన్ నుంచి కురుపాం మార్కెట్ వరకు రద్దీ


కొనుగోలుదారులతో రద్దీగా పూర్ణా మార్కెట్

జగదాంబ కూడలి, ఆగస్టు 15: వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గురువారం నగరంలోని ప్రధాన మార్కెట్లు కిటకిటలాడాయి. సామగ్రి ధరలు రెట్టింపు కావడంతో నగరవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పూల ధరలకు రెక్కలు వచ్చాయి. 50 గ్రాముల విడి పూలు రూ.60కి అమ్మకాలు సాగాయి. పూల దండల ధరలు రూ.150 నుంచి రూ.500 వరకు పలికాయి. అరటిపండ్లు డజను రూ.100, దానిమ్మ జత రూ.150 బత్తాయి డజను రూ.300, యాపిల్ జత రూ.100, ద్రాక్ష కేజీ రూ.200 వరకు విక్రయించారు. అరటి, తమలపాకులు, మామిడి ఆకుల ధరలు పెంచడంపై కొనుగోలుదారులు అసహనం వ్యక్తం చేశారు. పండగ సందర్భంగా పూజా సామగ్రి ధరలను విపరీతంగా పెంచి అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పూజకు బంగారు కాసులు తప్పనిసరి కావడంతో వాటి విక్రయాలు జోరందుకున్నాయి. ప్రారంభ ధర రూ.3,500 ఉంది. బంగారం ధర పెరగడం కారణంగా కాసుల ధరలు పెరిగాయని కురుపాం మార్కెట్ వ్యాపారులు తెలిపారు.

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా నూతన వస్త్రాలు ధరించేందుకు మహిళలు ఆసక్తి చూపుతారు. దీంతో వస్త్ర వ్యాపారం జోరుగా సాగింది.పుట్‌పాత్, రెడీమేడ్, షాపింగ్ మాల్స్ వద్ద మహిళల సందడి కనిపించింది. పూర్ణామార్కెట్ పందుంపుల్ల సందులో అమ్మవారి పూజల్లో వినియోగించే అలంకరణ చీరల కోసం కొనుగోలుదారులు బారులు తీరారు. ఈ నేపథ్యంలో రహదారులన్నీ రద్దీగా మారాయి. జగదాంబ జంక్షన్‌లో ట్రాఫిక్ ఇబ్బందులతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడ్డారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాచ్‌హౌస్, లేపాక్షి వద్ద రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు సాగించడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. పూర్ణామార్కెట్ వద్ద వన్‌టౌన్ పోలీసులు ముందస్తు చర్యలతో ట్రాఫిక్ కష్టాలు తప్పాయి.

అప్పన్నకు వైభవంగా స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, ఆగస్టు 15: వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవల్లో భాగంగా గురువారం స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. వేకువజామున స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. ఆలయ పద్మనిధి నుంచి స్వర్ణ పుష్పాలు తీసి భక్తులతో స్పృశింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం నృసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ ప్రతి నామానికి స్వర్ణ పుష్పంతో పూజలు చేశారు. తరువాత అదే వేదికపై ఆర్జిత నిత్య కల్యాణం జరిపారు.

నిత్యాన్న ప్రసాద పథకానికి రూ. లక్ష విరాళం

సింహాచలం, ఆగస్టు 15 : వరాహలక్ష్మీనృసింహస్వామి నిత్యాన్న ప్రసాద పథకానికి పెందుర్తి ప్రాంతానికి చెందిన అంబికా స్వీట్స్ అధినేత నూలు సత్యనారాయణ దంపతులు రూ. లక్ష విరాళంగా సమర్పించారు. విరాళం మొత్తాన్ని చెక్ రూపంలో దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తికి గురువారం అందజేశారు.ఆలయ ఆచారం ప్రకారం దాత కుటుంబ సభ్యులకు అధికారులు అంతరాలయంలో స్వామివారి దర్శనం కల్పించి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

అప్పన్నను దర్శించుకున్న మాజీ మంత్రి వెల్లంపల్లి

రాష్ట్ర మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు వరాహలక్ష్మీ నృసింహస్వామిని గురువారం దర్శించుకున్నారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్న ఆయన గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, అధికారులు స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

కార్మికుల సమస్యలపై చలో ఢిల్లీ

తగరపువలస, ఆగస్టు 15 : చిట్టివలస జూట్‌మిల్లులో మారు పేరుతో పనిచేసి ఎటువంటి పరిహారాలు పొందని కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెలాఖరులోగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టను న్నట్టు కాంగ్రెస్ కార్మిక సంఘం ప్రకటించింది. గురువారం వారు చిట్టివలసలోని పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మారుపేరులో పని చేసిన కార్మికుల వివరాలపై కార్మిక శాఖ, పీఎఫ్ కమిషనర్ ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. ఈవిషయమై ఇతర కార్మిక సంఘాల నాయకులతో కలిసి ఢిల్లీ వెళ్లి అధికార, ప్రతిపక్ష నాయకులకు సమస్యలను విన్నవిస్తామని చెప్పారు. మిల్లు మూతపడినా యాజమాన్యం కార్మికులకు రావాల్సిన పరిహారాలు అందించలేదని దీనిపై కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు జేవీ కైలాస్, ఎం. ఆదినారాయణ, డి.అప్పలరెడ్డి, జి. అప్పారావు బి. రామారావు, డెక్కతి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మాంసం విక్రయాలు

వెంకోజీపాలెం, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం నాడు నగరంలో పలుచోట్ల చికెన్, మటన్ విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. కొత్త వెంకోజీపాలెం సిగ్నల్ వద్ద జాతీయ రహదారి పక్కనున్న చికెన్ స్టాక్ పాయింట్ వద్ద గురువారం ఉదయం నుంచీ మాంసం విక్రయాలు చేపట్టారు. అధికారులకు తెలిసినా పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి.

నిత్యావసర సరకులు పంపిణీ



విశాఖపట్నం, ఆగస్టు 15 : చిన వాల్తేరు మహమ్మదీయ మసీదు యూత్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, తూర్పు మైనారిటీల అధ్యక్షుడు మహమ్మద్ రహమతుల్లా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సినిమా గైడ్

- **తంగలాన్ :** శారద, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి).
- **మిస్టర్ బచ్చన్ :** కామేశ్వరి, మెలోడి, శరత్, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), కన్య, విశేష్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం).
- **ఆయ్ :** రమాదేవి, వెంకటేశ్వర-2, కిన్నెర, శ్రీనరసింహ (గోపాలపట్నం).
- **కమిటీ కుర్రోళ్ళు :** శ్రీవెంకటేశ్వర, మోహిని (గాజువాక),
- **తుఫాన్ :** జగదాంబ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ (104 ఏరియా),నరసింహ(గోపాలపట్నం),శ్రీకన్య-1(గాజువాక), ,అరుణ (పెదగంట్యాడ).
- **భవనమ్ :** లక్ష్మి (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి),
- **సింబా :** జగదాంబ, మోహిని (గాజువాక)
- **సంఘర్షణ :** క్రాంతి
- **శివం భజే :** లక్ష్మీకాంత్ (గాజువాక)
- **రాయన్ :** సంగం, శ్రీకన్య-2 (గాజువాక)
- **కల్కి :** శ్రీరామ, సప్తగిరి(తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 42, టమాటా 26, వంకాయలు (తెలుపు) 40, వంకాయలు (నలుపు) 52, బెండకాయలు 20, పచ్చిమిర్చి 52, కాకరకాయలు 34, బీరకాయలు 30, ఆనపకాయలు 16, కాలీఫ్లవర్ 38, క్యాబేజి 26, క్యారెట్ 28, దొండకాయలు 36, బంగాళదుంపలు 36, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 40, అల్లం (పాతది) 145, బరబటి 30, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 82, గోరుచిక్కుడు 36, దోసకాయ 22, వెల్లుల్లి (పెద్దవి) 195, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 56, పొటల్స్ 34, కీరదోస 30, కాప్సికమ్ 58, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 44, కంద 58, దేముడు చిక్కుడు 84, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 34, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 28, మామిడి అల్లం 70, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	490
విజయనగరం	494
శ్రీకాకుళం	494

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	80
ఫారం ధర	--	100
విత్ స్కిన్	--	170
స్కిన్‌లెస్	--	180

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..



జీవీఎంసీ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న కమిషనర్ సంపత్‌కుమార్



అన్న క్యాంటీన్‌కు రూ. లక్ష విరాళం ఇచ్చిన అప్పలనాయుడును సత్కరిస్తున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



ఏయూలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఇన్‌చార్జి వీసీ శశిభూషణరావు

మది నిండా..జాతీయ జెండా

- వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవం
- మహనీయుల సేవలను కొనియాడిన నాయకులు, అధికారులు
- అబ్బురపరిచిన విద్యార్థుల విన్యాసాలు

భీమునిపట్నం, ఆగస్టు 15 : తూర్పు, భీమిలి నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. భీమిలి పట్టణంలోని బీచ్ రోడ్డులో ఉన్న టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జాతీయ పతాక ర్యాలీని ఆయన ప్రారంభించారు. జోన్ వన్ కార్యాలయం వద్ద జడ్సీ కనకమహాలక్ష్మి, పొట్టిశ్రీరాములు జీవీఎంసీ హైస్కూల్లో హెచ్‌ఎం సింహాచలం, ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు మనోరంజిని, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దంతులూరి వెంకట శివ సూర్యనారాయణరాజు, భీమిలి పోలీసు స్టేషన్‌లో సీఐ రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ గోపిచంద్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ శ్రీదేవి, వైసీపీ కార్యాలయంలో 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలరావు, జీవీఎంసీ పండిట్ నెహ్రూ హైస్కూల్‌లో ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ అలివేలు మంగమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

విద్యా రంగంలో నంబర్ వన్‌గా ఏయూ

వెంకోజీపాలెం : విద్యా రంగంలో ఏయూను నంబర్ వన్‌గా నిలపడమే తమ లక్ష్యమని ఇన్‌చార్జి వీసీ ఆచార్య జి. శశిభూషణరావు అన్నారు.ఏయూలో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. అనంతరం ఎన్‌సీసీ, క్రీడలు, జాతీయ సేవా పథకంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయన ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ కిషోర్‌బాబు, ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు, ఎంవీఆర్ రాజు, కె. సీతామాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ కార్యాలయంలో..

జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద కమిషనర్ పి. సంపత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కార్యదర్శి పి. నల్లనయ్య రచనా సహకారంతో మాధవదార హైస్కూల్ విద్యార్థులతో చేపట్టిన కార్యక్రమాలు అలరించాయి. అలాగే జీవీఎంసీలోఉత్తమ సేవలందించిన 279 అధికారులకు కమిషనర్ ప్రశంసాపత్రాలు అందిం చారు.

ఎండాడ : ఎండాడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఎన్‌సీసీ కెడెట్లు చేపట్టిన రెండు వేల అడుగుల త్రివర్ణ పతాక ర్యాలీని డీఈవో చంద్రకళ, సమగ్ర శిక్షాభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వానపల్లి శైలజా, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు. ఎండాడ-రుషికొండ డబుల్ రోడ్డులో ఉన్న సెయింట్ లూక్స్ నర్సింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.ప్రభావతి, ముబారక్ కాలనీలో బొహ్రా ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బొహ్రా ముస్లిం గురువు ఆమిల్ సాహెబ్ పతాకావిష్కరణ చేశారు. వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎండాడలో జనసేన భీమిలి నియోజకవర్గం పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి పంచకర్ల సందీప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మధురవాడ : వాంబే కాలనీలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్ళా వెంకటరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మధురవాడ విద్యుత్ కార్యాలయం వద్ద జోన్-3 డీఈ పోలాకి శ్రీనివాసరావు, మధురవాడ పౌర సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాశరావు, సీపీఐ కార్యాలయం వద్ద కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

విశాలాక్షినగర్, : విశాలాక్షినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏపీజేఏసీ అమరావతి విశాఖ జిల్లా చైర్మన్, అసోసియేషన్ అధ్యక్షుడు సత్తి నాగేశ్వరరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీలోని సీనియర్ పెన్షనర్లను అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. జోడుగుళ్లపాలెం ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు టీడీపీ అధ్యక్షుడు అక్కరబోయిన రాంబాబు, బీజేపీ మహిళా మోర్చా విశాఖ పార్లమెంట్ అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత, చిన్నారావు పాల్గొన్నారు. విశాఖ రేంజ్ కార్యాలయంలో డీఐజీ గోపినాథ్ జెట్టీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ కార్యాలయం మేనేజర్ సూర్యారావు, ఐఎస్ఎస్ శ్రీకాంత్, సీసీ గణేష్, సీఐలు రమణయ్య, ప్రేమ్‌కుమార్, మల్లికార్జునరావు, సతీష్ పాల్గొన్నారు.

ఆనందపురంలో..

ఆనందపురం : మండలంలోని అన్ని పంచాయతీల్లోనూ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ మజ్జి శారాదా ప్రియాంక పతాకావిష్కరణ చేయగా జడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, బంక సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు. వేములవలసలో వెంకటేశ్వర పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాతో పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. వేములవలస, గిడిజాల, గండిగుండం, రామవరం, శొంఠ్యాం, తర్లువాడ, చందక, వెల్లంకి తదితర పంచాయతీల్లోనూ వేడుకలు ఘనంగా జరిగాయి. గిడిజాల గ్రామంలో 300 అడుగుల జాతీయ జెండాతో ఊరేగింపు నిర్వహించారు.

కేంద్ర కారాగారంలో..

ఆరిలోవ : కేంద్ర కారాగారంలో సూపరింటెండెంట్ ఎస్. కిశోర్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దేశ భక్తిని పెంపొందించుకోవాలని. ప్రతి ఉద్యోగి బాధ్య తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అంతకముందు ఆయన సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిం చారు. విమ్స్ ఆసుపత్రిలో డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు, పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో జేడీ రామకృష్ణ, చినగదిలి రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్, జూపార్కులో జూ క్యూరేటర్, ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌లో సీఐ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విశాఖ వేలీ స్కూలు, శ్రీకృష్ణాపురం అంబేడ్కర్ గురుకు పాఠశాల, మహిళా ప్రాంగణం, తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెదగదిలి ప్రాథమిక పాఠశాలలోనూ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

తగరపువలసలో ...

తగరపువలస : తగరపువలసలోని అన్ని ప్రాంతాల్లోనూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ కార్యాలయం వద్ద సీనియర్ నాయకుడు చిల్ల నర్సింహులు, కాంగ్రెస్ కార్మిక సంఘం కార్యాలయంలో జేవీ కైలాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. చిట్టివలస ఉన్నత పాఠశాల, బంగ్లామెట్ట జీవీఎంసీ పాఠశాల, దివీస్ కర్మాగారంలో వేడుకలు జరిగాయి.



భీమిలిలో జెండాను ఆవిష్కరిస్తున్న జడ్సీ కనకమహాలక్ష్మి

మహనీయుల త్యాగఫలం

కొమ్మాది : ఎందరో మహనీయుల త్యాగం వల్ల దేశానికి స్వాతంత్రం వచ్చిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పీఎం పాలెం తులసీనగర్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకుడు వాండ్రాసి అప్పలనాయుడు అన్న కేంటీన్ నిర్వహణకు లక్ష రూపాయల చెక్కును గంటాకు అందజేశారు. సేవానగర్‌లో టీడీపీ నాయకుడు యార్లగడ్డ జీవన్‌కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త తలశిల విజయమోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జీవీఎంసీ జోన్-2 కార్యాలయం వద్ద జడ్సీ శైలజావల్లి, కొమ్మాది విజయం పాఠశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయభాస్కర్, పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాగోతి సూర్యప్రకాష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బక్కన్నపాలెం 16వ పోలీస్ బెటాలియన్‌లో ఇన్‌చార్జి కమాండెంట్ సీహెచ్ పద్మనాభరాజు, అసిస్టెంట్ కమాండెంట్ వి. నారాయణ జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే పీఎం పాలెంలోని తారకరామ నగర్‌లో సాయిశక్తి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని సంఘం అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కార్యదర్శి ఆదినారాయణ ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాధవీ గణేశ్, రంగారావు, బత్తుల గణేశ్, నర్సింగ్ పట్నాయక్, ఆర్టీసీ శ్రీనివాస్, సత్యనారాయణ, ఆడారి రమణ, ఎస్.గణేశ్, సత్య నారాయణ, శంకరరావు, ప్రభాకర రావు, ఆదర్శ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.

తీర ప్రాంత గ్రామాల్లో..

సాగర్‌నగర్ : సాగర్‌నగర్, గుడ్లవానిపాలెం, రుషికొండ ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. సాగర్‌నగర్ రిటైర్డ్ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గుడ్లవానిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. గ్రంథాలయం వద్ద జరిగిన వేడుకల్లో స్థానిక ఎస్‌బీఐ మేనేజర్ రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు.

బీజేపీ కార్యాలయంలో...

పెదవాల్తేరు : చినవాల్తేరు మహ్మదీయ మసీదులో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, మాజీ కార్పొరేటర్ బాద్రున్నిషా గౌస్, జనసేన 21వ వార్డు అధ్యక్షురాలు నందిత, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలోనూ వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ్, విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర జాతీయ జెండాను ఎగురవేశారు. చినవాల్తేరులోని లిల్లీ వైట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వీవీ రమణమూర్తి, మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే రాజాన రమణి పాల్గొన్నారు.



తారకరామ నగర్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న సాయిశక్తి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ఎంవీపీ కాలనీ : సత్యసాయి విద్యా విహార్‌లో దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ మొదటివైస్ ఛాన్సలర్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశిష్ట ప్రొఫసర్ వై. సత్యనారాయణ జెండా ఎగురవేశారు. ఎంవీపీ కాలనీ నగర శాఖ గ్రంథాలయంలో విశ్రాంత గ్రంథాలయ అధికారి అప్పారావు, రైతు బజారులో ఎస్టేట్ అధికారి జి. ప్రసాద్ జెండా ఎగురవేశారు. 17వ వార్డు ఆదర్శనగర్, ఎంవీపీ అయిదో సెక్టరులోని మూజీ పార్కులో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడె పట్టాభిరాం, 18వ వార్డు ఏటీసీ పార్కులో కార్పొరేటర్ గొలగాని మంగవేణి జెండా ఎగురవేశారు.

పద్మనాభంలో..

పద్మనాభం/పద్మనాభం రూరల్ : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో సాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాంబాబు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆనందకుమార్, పోలీసు స్టేషన్ వద్ద సీఐ శ్రీధర్, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏఈ రమేశ్, పద్మనాభం జెడ్పీ పాఠశాల వద్ద చైర్మన్ అవనాపు నాగమణి జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు. బర్లపేటలోని స్వాతంత్ర సమరయోధుల స్మృతివనంలో సమరయోధులు రూపాకుల విశాలాక్షి, సుబ్రహ్మణ్యం విగ్రహాలకు బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ శైలజ, ఈఓఆర్డీ కుమార్, ఏఓ రాధ, డీటీ నియోగి, ఆర్ఐ కోటి, ఎస్సై శ్రీనివాసరావు, ఏఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతవరం సచివాలయంలో రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి వెంకటలక్ష్మి జెండా ఆవిష్కరించారు.

సింహాచలంలో..

సింహాచలం : సింహాచలం దేవస్థానం ఆధీనంలోని సంస్కృతోన్నత పాఠశాలలో ఈఓ సింగాల శ్రీనివాసమూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అడివివరం సహకార పరపతి సంఘ కార్యాలయం వద్ద పాలక మండలి అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, 98వ వార్డు కార్పొరేటర్ పివి నరసింహం వార్డులోని పలు పాఠశాలల్లోనూ, సింహాచలంలోని గురుకుల పాఠశాలలో ప్రధానాచార్యులు దాసరి సత్యారావు పతాకావిష్కరణ చేయగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అబ్బురపరచాయి.



పద్మనాభం మండల పరిషత్ కార్యాలయం వద్ద వేడుకలు



విశాఖ రేంజ్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న డీఐజీ గోపినాథ్ జెట్టీ



ఉత్తర కోస్తా సీఈ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



జాతీయ జెండాకు వందనం చేస్తున్న సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్



జెండా ఎగరవేస్తున్న సింహాచలం దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి

నడకతో సంపూర్ణ ఆరోగ్యం

ఆరిలోవ, ఆగస్టు 15 : ప్రతిఒక్కరూ రోజుకి కనీసం అర్ధ గంటైనా నడిస్తే ఆరోగ్యకరంగా ఉంటారని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. గురువారం ఆయన ముడసర్లోవ పార్కులో జరిగిన వాకర్స్ అసోసియేషన్ 15వ వార్షికోత్సవంలో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు వాకింగ్ అలవాటు చేసుకోవాలన్నారు. తొలుత ఆయన స్కిల్ డెవలెప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ సమీపంలో ఉన్న వాకర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద జాతీయ పతా కాన్ని ఆవిష్కరించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యన్నారాయణ, టీడీపీ నాయకులు ఒమ్మి అప్పలరాజు, రాగతి అచ్చుతరావు, తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ తేనీటి విందుకు ఇద్దరికి ఆహ్వానం

సిరిపురం, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమరావతిలోని రాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు నగరానికి చెందిన ఇద్దరికి ఆహ్వానం అందినట్టు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన తేనీటి విందుకు గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీఓ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం, చిల్డ్రన్స్ బ్రేవరీ అవార్డ్ కింద కొల్లగట్ల అలన మీనాక్షి ఉన్నారు. ఈమేరకు వారు గురువారం విజయవాడలోని గవర్నర్ బంగ్లాలో సాయంత్రం జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు.

ఘనంగా కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి జయంతి

భీమునిపట్నం, ఆగస్టు 15 : పట్టణంలో కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని విశాఖ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ సన్యాసిరావు కొనియాడారు. గురువారం డచ్ రోడ్‌లో వున్న ఆ సంస్థ కార్యాలయం ఆవరణలో కలిగొట్ల స్నిగ్ధశ్రీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రజల్లో ఎంత ఆదరణ ఉందన్నారు. అంతకముందు భీమిలి చారిత్రక నేపథ్యంతో కూడిన కథలను రచించిన రచయిత పొత్తూరు రాజేంద్ర ప్రసాద్ వర్మను అతిథులు ఘనంగా సన్మానించారు. అలాగే ఆయన రచించిన అందాల జాబిలి..భీమిలి (భీమునిపట్నం చారిత్రక కథలు) పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు.



జస్టిస్ జేకే మహేశ్వరికి స్వాగతం పలుకుతున్న జిల్లా న్యాయమూర్తులు

సుప్రీంకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం

గోపాలపట్నం, ఆగస్టు 15 : నగర పర్యటనలో భాగంగా విశాఖ విచ్చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జేకే మహేశ్వరికి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. గురువారం సాయంత్రం ఢిల్లీ నుంచి విశాఖ చేరుకున్న ఆయనకు విశాఖ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, జాయింట్ పోలీస్ కమిషనర్ కె.ఫకీరప్ప, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్‌తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పలువురు న్యాయమూర్తులు స్వాగతం పలికారు.

ఆనందపురం మార్కెట్ కిటకిట

ఆనందపురం, ఆగస్టు 15 : ఆనందపురం పువ్వుల మార్కెట్ కొనుగోలుదారులతో గురువారం కిక్కిరిసిపోయింది. విశాఖ, శ్రీకాకుళం, అనకాపల్లి తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో కొనుగోలుదారులు తరలిరావడంతో జంక్షన్ కిటకిటలాడింది. ఇదే అదునుగా అమ్మకందారులు వారికి నచ్చిన ధరలకు అమ్మకాలు జరిపారు. సాధారణ రోజుల్లో కిలో రెండు వేల రూపాయలు అమ్మే కనకాంబరాలు నాలుగు వేలు నుంచి ఐదు వేల రూపాయలకు విక్రయించారు. చామంతి, గులాబీలు గతంలో రెండు వందల రూపాయలకు అమ్మగా ఇప్పుడు ఏకంగా సగానికి సగం పెంచి నాలుగు వందల రూపాయలకు అమ్మకాలు జరిపారు. కొబ్బరికాయలు, అరటి పళ్లు కూడా అధిక ధరలకు అమ్మకాలు చేశారు. శ్రావణ మాసం రెండవ శుక్రవారం అమ్మకందారులకు వరంగా మారింది. కాగా ఆనందపురం కూడలిలో భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న మార్కెట్